# శిష్టకరణం లేఖ

శిష్టకరణ సంఘం వారి వార్త లేఖ

సంపుటి 6, సంచిక 9 | ఆగష్టు, 2026 | పుటలు 26


## ఈ సంచికలో...


| | |
|---|---|
| 2 | సమాజ వార్తవాహిని |
| 3-4 | కీర్తి కిరీటాలు |
| 5 | సంపాదకీయం |
| 5 | ముఖాముఖీ |
| 6 | బహిరంగ వేదిక |
| 7-9 | ఆలంబన క్షేత్రం |
| 10-12 | ఆంధ్ర ప్రదేశ్ |
| 13 | ఇతర రాష్ట్రాలు |
| 14 | కలం స్నేహితులు |
| 15 | వ్యవస్థాపక సీమ |
| 15 | మన యూట్యూబర్లు |
| 16 | వివాహ వేదిక |
| 17-18 | ప్రతిభాస్థలి |
| 19 | ఆరోగ్యమస్తు |
| 19 | భువన కరణం |
| 20-21 | ఐక్యవేదిక విశేషాలు |
| 22-26 | కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. |


## సంఘాల నిర్మాణం - పరిధి - నిర్వహణ

రాష్ట్రాల జిల్లాల మరియు ప్రాంతీయ శిష్టకరణ సంఘాల అద్యక్ష కార్యదర్శి మరియు కార్యవర్గ సభ్యులకు,

హృదయపూర్వక శుభాకాంక్షలు

మీ అందరి అవగాహన కొరకు మన సంఘాల నిర్మాణ మరియు ఆచరణ విషయాలు పొందు పరుస్తున్నాను

ప్రాంతీయ (మండల లేదా బ్రాంచీల) సంఘాలే నిజమైన శిష్టకరణ సంఘాలు వాటిల్లో నేరుగా మన బంధువులు కుటుంబ సభ్యులు సభ్యులుగా సుమారు 50 నుండి 300 వరకూ ఉంటూ స్వతంత్ర కార్యవర్గాన్ని కలిగి ఉండి నేరుగా బంధువుల కష్టసుఖాలను గమనిస్తూ వారి సంక్షేమం కోసం పని చేస్తాయి

ఈ సంఘాలే కుల ధృవీకరణ ఇతర గుర్తింపు పత్రాలు సంఘ సభ్యులకు జారీ చేస్తాయి

అటువంటి సంఘాలు జిల్లా వ్యాప్తంగా ఒక సమాఖ్యగా ఏర్పడి జిల్లా సంఘాలుగాను రాష్ట్ర వ్యాప్తంగా జిల్లా సంఘాల ద్వారా రాష్ట్ర సంఘాలను వాటి ద్వారా అఖిలభారత సంఘంను ఏర్పరుచుకున్నాయి

ప్రాంతీయ సంఘాల నుండి అఖిలభారత సంఘం వరకూ గల అన్ని సంఘాలు స్వతంత్ర కార్యవర్గాలు కలిగి వాటి పరిధిలో అవి పని చేసుకుంటూ సహాయ సహకారాలు అందించుకుంటాయి

ఐతే జిల్లా సంఘాలకు ప్రాంతీయ సంఘాలపై అధికారాలు అజమాయిషీలు ఉండవు అలాగే రాష్ట్ర సంఘాలకు జిల్లా సంఘాలపై గానీ రాష్ట్ర సంఘాలపై అఖిలభారత సంఘానికి కూడా ఎటువంటి అజమాయిషీ అధికారాలు ఉండవు మరీ ముఖ్యంగా ఆయా సంఘాల ఎన్నికల నిర్వహణ విషయంలో సంపూర్ణ స్వతంతతను కలిగి ఉంటాయి

జిల్లాసంఘం ఏ బ్రాంచి సంఘానికి గాని రాష్ట్ర సంఘాలు జిల్లా సంఘాలకు గాని అలాగే అఖిలభారత సంఘం రాష్ట్ర సంఘాలకు గాని ఎన్నికలు నిర్వహించడం గానీ వాటి విషయంలో జోక్యం చేసుకోవడానికి గాని హక్కు అధికారాలు లేవు. కేవలం సలహా ఇవ్వడం కోరితే సంధాన కర్తలుగా వ్యవహరించడం వరకూ మాత్రమే బాధ్యతని కలిగి ఉంటాయి.

అలా కాకుండా ఎవరైనా అసంతృప్తి అసమ్మతి లేదా స్వార్ధ పరుల ప్రలోభాలకు లోనైన వారితో ఎన్నికలు జరిపిస్తే అది వేర్పాటువాద సంఘమే అవుతుంది కానీ అసలు సంఘం కాజాలదు.

కారణం మరోసారి గుర్తు చేసుకుంటే ప్రాంతీయ (మండల/ బ్రాంచి ) సంఘాలే నిజమైన ప్రజల ప్రతి నిధులు. మిగిలిన జిల్లా రాష్ట్ర మరియు అఖిలభారత సంఘాలు వాటి సమాఖ్య స్వరూపాలే.

ఈ విషయాలను ప్రతి సంఘం తప్పకుండా తెలుసుకొని స్వతంత్ర సంఘాలుగా తమతమ కార్యవర్గ ఎన్నికలను సమయానుసారం నిర్వహించుకుంటూ కార్యవర్గ సమావేశాలను నిర్వహించుకుంటూ సహకరించుకుంటూ సామాజిక వర్గ కుటుంబాల సంక్షేమానికి కృషి చేయవలసినదిగా విజ్ఞప్తి

కృతజ్ఞతలతో

*గొడబ గౌరీ ప్రభాకర్ దాస్*
*అధ్యక్షులు,*
*విశాఖపట్నం జిల్లా శిష్టకరణం అసోసియేషన్*

## లేఖ వార్షిక అవార్డులు 2026 - నామినేషన్ల స్వీకరణ నేడే ప్రారంభం!


*(వివరాల కోసం 20వ పేజీ చూడండి)*


## A Few Disclaimers

This newsletter is published by Sistakaranam Ikya Vedika digital team, a voluntary group from the Sistakaranam Community. Being published by a voluntary group, it has no affiliation to any other association and, in fact, attempts to bring you updates from all associations & groups of our community.

One aspect about this newsletter, which we are still figuring out, is the statutory need for registering it. Our initial assessment is that this newsletter may not need any registration, mainly due to 4 reasons: (1) It's a digital magazine, for which currently no government regulations exist, (2) It's not a printed magazine, which requires approval of RNI (Registrar of Newspapers for India) , (3) It's not a commercial venture, but a collaborative voluntary effort from members of our community and (4) It's for private circulation only, meaning that it is meant only for members of the Sistakaranam community. However, we are open for advice in this matter, and reiterate that we shall abide by any statutory requirements, once the same is clear.

As for the content in the newsletter, including advertisements, it is all sourced either through contributions from members of the community, or from resources that are in the public domain, including news media and social media (such as Facebook & WhatsApp), without any financial consideration to anyone. If you have any reservations about the content, please reach out to Ikya Vedika digital team (details in the last page).

www.skiv.online

# సమాజ వార్తవాహిని

## నిరుపమాన ఐక్యత ప్రదర్శిస్తూ అగ్రనాయకులు సమావేశం

శిష్టకరణం ఐక్యవేదిక ఎల్లప్పుడూ మన సమాజ ఐక్యత మరియు కుల శ్రేయస్సు కోసం అందరి సహకారం ఉండాలని విశ్వసిస్తూ వచ్చింది.

సమాజ ఐక్యతకు సంబంధించిన మా ఆశయాలను ప్రారంభం నుండి ప్రోత్సహిస్తూ వచ్చిన ప్రముఖ నాయకులు, భువనేశ్వర్ శిష్టకరణం అసోసియేషన్ అధ్యక్షులు **డాక్టర్ రఘుపత్రుని భీమారావు** గారు, ఆయన సతీమణి శ్రీమతి ఆర్. ఆశలత గారితో కలిసి, మన సమాజంలోని వివిధ నాయకులను సంప్రదించే బాధ్యతను చేపట్టారు. ఈ ప్రయత్నంలో వారికి, సిష్టకరణం ఐక్యవేదికకు సుదీర్ఘకాల మద్దతుదారు మరియు ప్రముఖ శిష్టకరణ నాయకులు, రాజకీయ రంగంలో ప్రముఖ ప్రజాప్రతినిధి అయిన **శ్రీ బెహరా భాస్కరరావు** గారు తోడయ్యి, విశాఖపట్నంలో శిష్టకరణం కీలక నాయకుల ఉన్నత స్థాయి సమావేశాన్ని నిర్వహించడానికి అవసరమైన నాయకత్వాన్ని మరియు నిర్వహణపరమైన సహకారాన్ని ఎప్పటిలాగే అందించారు.

దీనికి బీజం డాక్టర్ భీమారావు గారు **శ్రీ పోలుమహంతి ఉమామహేశ్వరరావు** గారిని భువనేశ్వర్‌కు ఆహ్వానించినప్పుడే పడింది; వేసవి సెలవుల ప్రయాణాల్లో ఉన్న నరేష్ పట్నాయక్ ను, నన్ను కూడా వారితో తీసుకువెళ్లారు. ఆ సందర్భంగా, గత నెల లేఖలో తెలియజేసినట్లుగా, డాక్టర్ భీమారావు గారి నివాసంలో ఒడిశాకు చెందిన ప్రముఖ శిష్టకరణాలతో ఒక సమావేశం జరిగింది.

అనంతరం, నాయకులతో మమేకమయ్యే ప్రయత్నాల్లో భాగంగా, డాక్టర్ భీమారావు, శ్రీమతి ఆశాలత ప్రముఖ శిష్టకరణం నాయకులను కలిశారు. **శ్రీ బెలగం జయప్రకాష్ నారాయణ** గారిని పార్వతీపురంలో వారి నివాసంలో, విశాఖ స్టీల్ ప్లాంట్ కు చెందిన **శ్రీ మంత్రి రాజశేఖర్** గారిని వారి నివాసంలో, **శ్రీ కె. బెనర్జీ** గారిని విశాఖపట్నంలో వారి నివాసంలో మరియు **శ్రీ అక్కుమహంతి రాజా** గారిని అనకాపల్లిలో జరిగిన ఒక సామాజిక సమావేశంలో కలిశారు. అదే సమయంలో, శ్రీ భాస్కరరావు కూడా విశాఖపట్నంలో **శ్రీ ఎస్.ఎన్.కె. మహంతి** తో సహా పలువురు నాయకులను సంప్రదించారు; అలాగే హైదరాబాద్ వెళుతూ **శ్రీ డి.వి. కృష్ణారావు** ను కలిశారు.

పర్యవసానంగా, 2026 జూలై 29న NAD, విశాఖపట్నంలో శ్రీ భాస్కర రావు అధ్యక్షతన ఒక భారీ ఉన్నత స్థాయి సమావేశం జరిగింది. వివిధ ప్రాంతాల నుండి మన నాయకత్వ బృందాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 30 మందికి పైగా శిష్టకరణాలు ఇందులో పాల్గొన్నారు.

ప్రధాన సమావేశంలో ప్రముఖ నాయకులు:

- శ్రీ బెహరా భాస్కరరావు
- డాక్టర్ ఆర్ భీమారావు
- శ్రీ పోలుమహంతి ఉమా మహేశ్వర రావు
- శ్రీ డివి కృష్ణారావు
- శ్రీ SNK మహంతి
- శ్రీ అక్కుమహంతి రాజా
- శ్రీ ఎన్ గజపతి రావు
- శ్రీ మంత్రి రాజశేఖర్
- శ్రీ BRM పాత్రో
- శ్రీ డబ్బీరు సత్య ప్రసాద్
- శ్రీ జి ప్రభాకర్ దాస్
- శ్రీ ఎం గౌరీ శంకర్
- శ్రీ కెఎల్ బెనర్జీ

ఈ సమావేశం యొక్క ముఖ్య పరిణామం ఏమిటంటే, మన శిష్టకరణం సామాజిక వర్గానికి చెందిన ప్రధాన నాయకత్వ బృందంతో కలిసి విశాఖపట్నంలో ఒక భారీ సామాజిక కార్యక్రమాన్ని నిర్వహించాలనే ప్రతిపాదన. ఈ సమావేశానికి హాజరైన నాయకులందరూ తమతమ సంఘాలు మరియు బృందాలతో చర్చించి, ఆ భారీ కార్యక్రమానికి సంబంధించిన సూచనలను సిద్ధం చేయాలని శ్రీ బెహరా భాస్కర్ రావు కోరుతూ, 23-08-2026న జరగబోయే ప్రారంభ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వారిని ఆహ్వానించారు. వేదిక వివరాలు త్వరలోనే ప్రకటించబడతాయి.

ఈ పరిణామాల పట్ల శిష్టకరణం ఐక్యవేదిక, లేఖ బృందం సంతోషం వ్యక్తం చేస్తూ, మన సమాజ అభ్యున్నతి కోసం భవిష్యత్తులో చేపట్టే అన్ని కార్యక్రమాలకు నాయకులందరికీ పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇస్తోంది.

*- నరహరినాథ్ శేఖరమంత్రి*




## రాజకీయ రంగం లో శిష్టకరణములు



1) గుంటూరు నగరంలో మహిళపై జరిగిన దాడి ఘటన అత్యంత దురదృష్టకరమనీ ఆ ఘటన పై వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భీమిలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి డబ్బీరు ప్రశాంతి పట్నాయక్ డిమాండ్ చేశారు. ఆమె స్థానిక మీడియాతో మాట్లాడుతూ ఈ విషయం తెలిపారు.

2) కూటమి ప్రభుత్వ అధినాయకులు ముఖ్య మంత్రి వర్యులు గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి పాలనాదక్షతలో పెడన నియోజక వర్గ శాసన సభ్యులు గౌ శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ అన్న గారి ఆదేశానుసారం పెడన పట్టణ టీడీపీ అధ్యక్షులు యక్కల శ్యామలయ్య పర్యవేక్షణలో పట్టణ నాయకులు శ్రీనివాస్ వీణం ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ హయాంలో ప్రజా సంక్షేమం అభివృద్ధి పథకాలు అమలు వాటి విశిష్టత వివరిస్తూ ది 27/07/26 న మూడవ వార్డులోని 107 వ బూత్ పరిధిలో కరపత్రం ఆవిష్కరణ చేసి స్థానిక నివాసిత ప్రజలని డోర్ టు డోర్ ప్రచారంలో భాగంగా కలిసి కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ,కరపత్రాలు పంపిణీ చేసి తగు సమాచారం వివరించడం జరుగుతుంది.



3) మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు నక్రమంగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థను చేయడమైనది వైకాపా డాక్టర్ సెల్ అధ్యక్షులు సీనియర్ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ శ్రీనివాస పట్నాయక్ ఆరోపించారు మత్స్యకారుల హక్కుల సంరక్షణ వారి సంక్షేమ అభివృద్ధి కోసం నిరంతర పురాతన నాయకుడు డాక్టర్ సిద్ధిపేట రాజను రాజకీయ కక్షలు సాధించక్రమంగా రెస్టు చేశారని ఆరోపించారు



4) బీజేపీ సీనియర్ నాయకురాలు శ్రీమతి కూరాడ పావని కొంతమంది బీజేపీ రాజకీయ నాయకుల తో..





# కీర్తి కిరీటాలు

## శేషగిరి పట్నాయక్ కు అంతర్జాతీయ సాహిత్య పురస్కారం



విజయనగరం కు చెందిన ప్రముఖ కథా రచయిత శ్రీ అరసాడ శేషగిరి పట్నాయక్ గారికి అరుదైన అంతర్జాతీయ సాహిత్య పురస్కారం లభించింది.

తెలంగాణ అమెరికా తెలుగు సంఘం (TTA ) ఆధ్వర్యంలో అమెరికాలో జులై నెల 17, 18, 19 తేదీల్లో నిర్వహించిన మెగా కన్వెన్షన్ సభల్లో ఈ అవార్డులు ప్రకటించారు. ఇందులో కథల విభాగంలో అరసాడ శేషగిరి పట్నాయక్ గారు రచించిన ' 'నాన్న ఒక సిపాయి' అనే కథ ద్వితీయ బహుమతిగా నిలిచింది.

కేవలం రెండు పేజీలు మాత్రంగా ఉండి, కుటుంబ భావోద్వేగాలు అనే విషయం మీద ప్రపంచ స్థాయి కథల పోటీ నిర్వహించారు.

అవార్డుతో పాటు నూరు అమెరికా డాలర్లు (సుమారు పదివేల రూపాయలు) నగదు బహుమతి లభించింది.

రచయిత శేషగిరి పట్నాయక్ గారు ఇదివరలో ముల్కనూరు విజేత మరియు ఎమ్మెస్సార్ విజేతగా రవీంద్ర భారతి హైదరాబాదులో సన్మానం పొందారు.

## "సంజ్ఞలు, సంకేతాల ద్వారా భావ వ్యక్తీకరణ " పై ఆకాశవాణి ప్రసారం

14-7-26 మంగళవారం ఉదయం 7 గంటల 20 నిమిషాలకు, లో ఆకాశవాణి విశాఖపట్నం లో "సంజ్ఞలు, సంకేతాల ద్వారా భావ వ్యక్తీకరణ" అనే అంశంపై - Dr కంఠి మహంతి సుచిత్ర తో డైరెక్టర్, ప్రజ్వలవాణి స్వచ్ఛంద సంస్థ పరిచయం ప్రసారం. పరిచయకర్త: శ్రీమతి గుడివాడ నందినీ దేవి.




## 'సర్టిఫైడ్ కార్పొరేట్ డైరెక్టర్' గా శ్రీ బలివాడ వెంకట్రావు

శ్రీ బలివాడ వెంకట్రావు, డైరెక్టర్ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ కు ఇన్స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా సర్టిఫైడ్ కార్పొరేట్ డైరెక్టర్ గా సర్టిఫికెట్ వచ్చింది. మే 22, 23, మరియు 24న హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో విజయవంతంగా పాల్గొన్నందుకు ఈ సర్టిఫికెట్ ఆయనకు అందజేశారు.



IOD Building Tomorrow's Boards

Batch No. 395

CERTIFICATE

This is to certify that

Balivada Venkata Rao

has successfully completed the Board Level Training Programme

*Masterclass for Directors*

and has duly qualified to be awarded the title of

'Certified Corporate Director'

in recognition of demonstrated Professional Competence, Excellence in Corporate Governance, and Governance Leadership expected of Directors serving on Corporate Boards

This certification is conferred following successful participation in the programme held on May 22, 23 & 24, 2026, in Hyderabad, India

This certificate is issued under the Seal of the Institute of Directors (IOD), India.

New Delhi July 02, 2026

Secretary General, Institute of Directors (IOD)

Justice M. N. Venkatachaliah, Chairman Emeritus, Institute of Directors (IOD)

## JAAP శ్రీకాకుళం అధ్యక్షుడు గా శ్రీ బాలకృష్ణ



జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ (JAAP) శ్రీకాకుళం జిల్లా సంఘం అధ్యక్షుడు గా సీనియర్ జర్నలిస్ట్ శ్రీ బాలకృష్ణ పట్నాయక్ నియమితులయ్యారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం

## "కత మంచికే" కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం



5-7-2026 నాడు పశ్చిమగోదావరి జిల్లా నర్సాపురం మండలం చిట్టవరం గ్రామం లో "కత మంచికే" కొత్త సినిమా షూటింగ్ ప్రారంభం జరిగింది. మన శిష్టకరణం సినీ దర్శకురాలు నరసాపురానికి చెందిన శ్రీమతి బాలదారి నాగశ్రీ గారు దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా పూజా కార్యక్రమానికి హాజరైనారు. ఈ కార్యక్రమానికి సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కందుల దుర్గేశ్ గారి అబ్బాయి శ్రీ కందుల క్రిష్ణతేజ గారు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. వీరికి అభినందనలు.

## చి. జాహ్నవి కు 'షైనింగ్ స్టార్' పురస్కారం



పదో తరగతి పబ్లిక్ పరీక్షలు అత్యుత్తమ విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న షైనింగ్ స్టార్ అవార్డు పాతపట్నం మండలానికి చెందిన అమర జ్యోతి పాఠశాల లో చదువుతున్న చి. ఇప్పిలి జాహ్నవి సాధించింది. తల్లిదండ్రులు శ్రీ ఇప్పిలి రవికుమార్ మరియు శ్రీమతి. రాణి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియు వైస్ ప్రిన్సిపల్ శ్రీ ఇప్పిలి మురళీకృష్ణ ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## చి. రౌతుల జ్యోతిక కు 'షైనింగ్ స్టార్' పురస్కారం




రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు గౌ శ్రీ నారా చంద్రబాబు నాయుడు మరియు విద్యాశాఖ మంత్రివర్యులు గౌ శ్రీ నారా లోకేష్ వారి మేధస్సులో ఉద్భవించిన ప్రణాళికాబద్ధమైన నేటి బాలలను...రేపటి పౌరులుగా తీర్చిదిద్దాలి అనే లక్ష్యంతో, ఏర్పడిన బృహత్తర కార్యక్రమమే ప్రభుత్వం తలపెట్టిన ఉత్తమ విద్యా విధానంలో మంచి ఫలితాలు సాధించిన వారికి షైనింగ్ స్టార్ ప్రోత్సాహక పురస్కారం ప్రదానం చేయడం....

బాల్యదశలోనే ఇంతటి విశిష్ట ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించిన విద్యార్ధిని చి. రౌతుల జ్యోతిక కు మరియు ఇతర విద్యార్థిని విద్యార్థులకు, రాష్ట్ర ప్రభుత్వం నుండి విశేషమైన అత్యంత ప్రతిష్టాత్మక షైనింగ్ స్టార్ పురస్కారంతో పాటు ఇరవై వేల నగదు, గోల్డ్ మెడల్ ను గౌరవ శ్రీ కృష్ణా జిల్లా కలెక్టర్ మరియు రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణ రావు గారి వారి చేతులు మీదుగా అందుకున్న శుభ సందర్భంగా చిన్నారులకు శుభాకాంక్షలు.

అభినందనలతో

*శ్రీనివాస్ వీణం*
*ఫౌండర్ అండ్ చైర్మన్*
*మేమున్నాం సేవా సంస్థ*

# కీర్తి కిరీటాలు

## మానవ హక్కుల పై అవగాహన అవసరం

యువత, జనాభా, ఆరోగ్య, మానవ హక్కుల, సామాజిక భద్రత అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ వ్యవస్థాపక కార్యదర్శి శ్రీ శ్యాం ప్రసాద్ మంత్రి అన్నారు. అల్లూరి విజ్ఞాన కేంద్రంలో ఉమెన్ రైట్స్ కౌన్సిల్ 25 వార్షికోత్సవ తో పాటు ప్రపంచ జనాభా దినాన నిర్వహించిన సందర్భంగా ఆయన మాట్లాడారు..







## OFA పరిశోధనకు పేటెంట్ స్వీకరించిన శ్రీ బి.వి. రావు

మా మేధో సంపత్తి పోర్ట్‌ఫోలియోను బలోపేతం చేస్తూ, యంత్ర ఇండియా లిమిటెడ్ యొక్క ఒక యూనిట్ అయిన ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ అంబర్‌నాథ్ (OFA), "SRGM బ్రాస్ కార్ట్రిడ్జ్ కేస్‌కు CED కోటింగ్" కోసం పేటెంట్‌ను పొందింది. భారత నౌకాదళం కోసం అంతర్గత ఆర్&డి ద్వారా అభివృద్ధి చేయబడిన ఈ ఆవిష్కరణ, స్వదేశీ సాంకేతికత, తయారీలో శ్రేష్ఠత మరియు భారతదేశ రక్షణ సామర్థ్యాలను పెంపొందించడంలో OFA యొక్క నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ విజయం #MakeInIndia మరియు #AatmanirbharBharat దార్శనికతను ముందుకు తీసుకెళ్లడంలో మరో ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది, రక్షణ తయారీలో ఆవిష్కరణ మరియు స్వావలంబన పట్ల మా అంకితభావాన్ని బలపరుస్తుంది. @YantraIndiaLtd @DefProdnIndia @PIBMumbai @DefPROMumbai – ఈ గొప్ప వార్తను ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ డైరెక్టర్ శ్రీ బలివాడ వెంకటరావు పంపారు.




## చి. అనుహ్య, ఆమె బృందానికి 'బెస్ట్ పేపర్ అవార్డు'

హైదరాబాద్ నివాసితులు రామకృష్ణ, గీత దంపతుల కుమార్తె అయిన చి. త్యాడ అనుహ్య, బెంగళూరులోని IEEE నిర్వహించిన 12వ IEEE కనెక్ట్ సదస్సులో తన బృందంతో కలిసి 'బెస్ట్ పేపర్ అవార్డు'ను గెలుచుకున్నారు. లేఖ ఆమెను అభినందిస్తోంది.





CONECCT IEEE

2026 IEEE CONECCT

BEST PAPER AWARD

PRESENTED TO

Tanistha Hota ; Anuhya L.V.S Tyada ; Uday Kiran ; Vishnu Vijayakumar ; Animesh Giri

FOR THE PAPER TITLED

Defense in Depth: Intrusion Detection and Orchestrated Mitigation for Microservices

Paper ID: 2063

## డూడుల్ ఆర్ట్‌లో చి. అయాన్‌కు నాలుగవ స్థానం

విశాఖపట్నంలోని టింపనీ సీనియర్ సెకండరీ స్కూల్‌లో 5వ తరగతి చదువుతున్న, నాగమంత్రి రమేష్ కుమార్ మరియు బిందు ల కుమారుడు, చి. అయాన్ మహదేవ్ రాష్ట్ర స్థాయి డూడుల్ ఆర్ట్ పోటీలో నాలుగవ స్థానాన్ని సాధించాడు. 'లేఖ' అతన్ని అభినందిస్తోంది.





## శ్రీకాంత్ కు శిష్య బృందం పాద పూజ

స్థానిక డీసీసీ కార్యాలయ ప్రాంగణాన విఖ్యాత నృతయ్‌కారులు రఘుపాత్రుని శ్రీకాంత్ కు ఆయన శిష్య బృందం పాద పూజ చేసి గురు పౌరణ్మి వేళ తమ భక్తిని చాటుకున్న వైనం ఎంతో బాగుంది. వీరంతా మన రఘుపాత్రుని శ్రీకాంత్ కు శిష్యులు కావడం వారికొక వరం. మన శిష్టకర్ణ బంధువులు కు ఒక అదృష్ట బహుమతి మన శ్రీకాంత్ గారు.



## సంపాదకీయం

# కమ్యూనిటీ లో ఐక్యత -సమాజం లో సంఘటిత శక్తి

ఆశేష సమస్త విశిష్ట శిష్టకరణ బంధు జనులకు "లేఖ" హృదయపూర్వక నమస్సుమాంజలి.

ఈ నెలలో చాలా పరిణామాలు మన కమ్యూనిటీలో జరిగాయి.ఒక ఈవెంట్ కోసం "అందరం కలిసి పని చేద్దాం" అనే భావనతో అన్ని వర్గాల వారు కలిసి సంప్రదించడం జరిగింది. ఈ పునాది తోటే ఇంకా బలిష్ఠంగా తయారై మనము ఐక్యతతో ఒక సంఘటిత శక్తి వలె సమాజంలో కనిపిస్తే రాజకీయము గా, సామాజికంగా మన కుల అభివృద్ధి సాధ్యమైతుంది. ఈ దిశగా ఐక్యత మహాబలం మీద మనం కొద్దిగా చర్చించుకుందాం

ఒంటరి వ్యక్తి వేగంగా నడవగలడు; కానీ ఐక్యంగా నడిచే సమూహం చాలా దూరం ప్రయాణిస్తుంది." ఈ మాట సంఘ జీవితానికి అద్దం పడుతుంది. ఒక సంఘం గొప్పగా ఎదగాలంటే భవనాలు, ధనం, పదవులు మాత్రమే కాదు; సభ్యుల మధ్య ఉండే ఐక్యత, పరస్పర విశ్వాసం, సేవాభావం నిజమైన బలం.

మనం ఒక కుటుంబానికి చెందినవారిలా కలిసి పనిచేస్తే ఏ సమస్యనైనా సులభంగా అధిగమించగలం. అభిప్రాయాలు వేరైనా లక్ష్యం ఒక్కటే కావాలి – సంఘాభివృద్ధి, సమాజ శ్రేయస్సు. విభేదాలు వచ్చినప్పుడు విమర్శలతో కాదు, సంభాషణతో పరిష్కారం వెతకాలి. ఒకరిని ఒకరు గౌరవించుకోవాలి. తప్పులను ఎత్తిచూపడం కంటే, మంచి పనులను ప్రోత్సహించడం సంఘాన్ని బలోపేతం చేస్తుంది.

ఐక్యత ఉన్న సంఘంలో అసూయకు, అహంకారానికి, అపోహలకు స్థానం ఉండదు. అక్కడ ప్రేమ ఉంటుంది, పరస్పర సహకారం ఉంటుంది, బాధ్యత ఉంటుంది. ఒకరి విజయం అందరి విజయంగా, ఒకరి కష్టం అందరి బాధగా భావించే సంస్కృతి ఏర్పడుతుంది. అలాంటి సంఘమే కాలానికి తట్టుకుని నిలుస్తుంది.

చరిత్ర చెబుతోంది – ఐక్యతతో ఉన్న సమాజాలు ఎన్నో విజయాలను సాధించాయి. విభేదాల వల్ల బలమైన సంస్థలు కూడా బలహీనపడ్డాయి. అందువల్ల మన మాటల్లో, మన పనుల్లో, మన నిర్ణయాల్లో ఐక్యత ప్రతిబింబించాలి. ఐక్యతను దెబ్బతీసే పుకార్లు, వ్యక్తిగత విమర్శలు, వర్గపోరు వంటి వాటికి దూరంగా ఉండాలి.

మనలో ప్రతి ఒక్కరూ ఒక దీపంలాంటివాళ్లం. ఒక దీపం కొంత వెలుగు ఇస్తుంది. కానీ వేల దీపాలు కలిసి వెలిగితే చీకటినే పారద్రోలగలవు. అలాగే ఒక్క వ్యక్తి చేసే సేవ విలువైనదే అయినా, అందరూ ఐక్యంగా చేసిన సేవ సమాజంలో శాశ్వతమైన మార్పును తీసుకువస్తుంది.

కాబట్టి మనమందరం ఒకే సంకల్పంతో ముందుకు సాగుదాం. "నేను" అనే భావనను విడిచిపెట్టి, "మనం" అనే భావనను అలవరచుకుందాం. ఐక్యతను మన సంఘ సంస్కృతిగా మార్చుకుందాం. మన సంఘం ఆదర్శ సంఘంగా ఎదగాలని, భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలని ప్రతి సభ్యుడు కృషి చేయాలి.

"ఐక్యతే మన బలం… సేవే మన ధర్మం… సంఘాభివృద్ధియే మన లక్ష్యం

-జన్నుమహంతి వెంకట చంద్రబాబు

ప్రధాన సంపాదకులు లేఖ

సభ్యులు, శిష్టకరణం ఐక్యవేదిక

## ముఖాముఖీ

# జాతీయ స్థాయి ఉపాధ్యాయుడు, రచయిత, గాయకుడు

***భారత రాష్ట్రపతి చేతుల మీదుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందుకున్న ఒక సామాన్య శాస్త్ర ఉపాధ్యాయునికి రచయితగా, గాయకుడిగా కూడా మరో కోణం ఉంది. ఆయన TANA వారి 'హమ్ ఫర్ నేచర్' అనే గీతాల పోటీలో బహుమతి గెలుచుకున్నారు. ఆయన వృత్తి జీవితంలో, పాఠశాలల సంపూర్ణ అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం ఆయనను జిల్లా వనరుల వ్యక్తిగా గుర్తించింది. మద్రాసులోని వరల్డ్ తెలుగు ఫెడరేషన్ నుండి "కళ్ళు" (ఐస్) అనే ఉత్తమ నాలుగు పంక్తుల రచనకు ఆయన పురస్కారం అందుకున్నారు. ఆయన పదవీ విరమణ చేయడానికి ఇంకా మూడేళ్ల సర్వీసు మిగిలి ఉంది. ఆయన ఎవరో మీకు గుర్తుందా? ఆయనే కుదమ తిరుమలరావు, ఎం.ఏ., ఎం.ఇడి. ఆయన విజయగాథ గురించి ఆయనతోనే మాట్లాడదాం.***

***దయచేసి మీ వృత్తిపరమైన విజయాలను వివరించండి.***

నేను 1989లో నా ఉపాధ్యాయ వృత్తిని ప్రారంభించాను. నా 10 ఏళ్ల సర్వీసులో జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుని అవార్డును, 16 ఏళ్ల సర్వీసులో రాష్ట్ర స్థాయి అవార్డును మరియు 24 ఏళ్ల సర్వీసులో జాతీయ స్థాయి అవార్డును అందుకున్నాను.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి చేతుల మీదుగా నేను రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నాను. గౌరవనీయులైన రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ గారి చేతుల మీదుగా నేను జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాన్ని అందుకున్నాను. గౌరవనీయులైన ప్రధాన మంత్రి శ్రీ మన్మోహన్ సింగ్ తన కార్యాలయంలో విందు ఏర్పాటు చేసి, మాతో మూడు గంటల సమయం గడపడం నా జీవితంలో మరువలేని సంఘటన.

***శిష్టకరణ సామాజిక వర్గానికి మీరు అందించిన సేవలను తెలియజేయండి.***

రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంఘంలో కార్యవర్గ సభ్యునిగా వ్యవహరించి కార్తీక సమారాధన కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనుచున్నాను. జీవిత చందాదారునిగా చేరి, సభ్యత్వ కాంపైన్ లోనూ శిష్టకరణ భవనం అభివృద్ధికి కృషి చేయుట జరిగింది. శిష్టకరణ లేఖ మరియు మరికొన్ని శిష్టకరణాల సంకలనాలలో నా రచనలు జీవితగాథ విజయగాథలు చోటుచేసుకున్నాయి.

***ఏవైనా మరపురాని సంఘటనలు ఉంటే వివరించండి.***

మా విద్యాశాఖ వారు జిల్లా రీసోర్స్ పర్సన్ గా బాధ్యతలు అప్పగించారు. నాకంటే ఎక్కువ సర్వీస్ ఉన్నవారికి సైతం నేను బోధనా మెళకువలు, కృత్యాధార బోధనకు చేపట్టవలసిన కార్యక్రమాలు, పాఠశాల సర్వతోముఖాభివృద్ధికి చేయవలసిన పనులన్నీ స్పష్టంగా చెప్పగలిగే ఉపన్యాసకుడు కాగలిగాను.

స్వయంగా తరగతి గదిలో విద్యార్థులకు గుణాత్మక విద్య అందించేందుకు కృషి చేసినప్పుడు మాత్రమే అంత స్పష్టంగా చెప్పగలిగాను. అలా పది సంవత్సరాల పాటు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయిలో, శ్రీకాకుళం జిల్లా స్థాయిలో, పాలకొండ డివిజన్ స్థాయిలో, వీరఘట్టం మండల స్థాయిలో స్టేట్ రిసోర్స్ పర్సన్ గాను, కీ రిసోర్స్ పర్సన్ గాను, డిఆర్పీ గాను, స్ట్రాంగ్ టీచర్ గాను ఏకంగా నాన్ స్టాప్ గా పదేళ్ల పాటు కనీసం ఏభై రకాల శిక్షణ శిబిరాలలో ఏక్టివ్ గా పాల్గొని విజయవంతంగా నిర్వహించాను. సర్వ శిక్షా అభియాన్ స్టేట్ ప్రోజెక్ట్ డైరెక్టర్ ప్రత్యేకంగా అభినందిస్తూ హైదరాబాద్ నుంచి 2003లో లేఖ రాసి నాకు పోస్ట్ చేసారు.



***మన సమాజానికి ఏదైనా సందేశం?***

తోటి శిష్టకరణ కులం వారిని ప్రోత్సహిస్తూ ఉండాలి. మనలో ఎవరు అభివృద్ధి ఐనా మనకు గర్వకారణం అని భావించాలి. ప్రతిభావంతులకు మరింతగా తోడ్పాటును అందించాలి. సామాజిక బాధ్యత పాటిస్తూ మెలగాలి. వీలైనంత వరకూ మనవారి యోగ క్షేమాలు తెలుసుకుంటూ సమయాన్ని కేటాయించాలి. సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని నా సలహా.

***లేఖపై మీ వ్యాఖ్యలు.***

'శిష్టకరణ లేఖ' ధర్మపరులను రక్షించడంలో సమాజం యొక్క పాత్రను ఎటువంటి లాభాపేక్ష లేకుండా, అత్యంత గౌరవంతో, స్పష్టంగా మరియు నిజాయితీగా చాటిచెబుతుంది. కేవలం ఒక ప్రచురణ సంస్థ పాత్రకే పరిమితం కాకుండా, ప్రజలను ఏకం చేయడానికి మరియు సమావేశాలను ఏర్పాటు చేయడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తూ ఒక సేవా సంస్థలా పనిచేయడం నిజంగా

| | |
|---|---|
| తండ్రి | : దివంగత కుదమ నరసింగరావు బాబయ్య పట్నాయక్ |
| తల్లి | : అరమ్ జ్యోతి |
| భార్య | : నడుకూరు సుకన్య |
| కూతురు | : స్నేహ |
| అల్లుడు | : కుప్పిలి సందీప్ |
| స్వస్థలం | : కుదమ గ్రామం, పార్వతీపురం మన్యం జిల్లా |
| ప్రస్తుత స్థానం | : రాజాం |

అద్భుతమైన విషయం. ఎవరు ఏ రంగంలో కృషి చేస్తున్నారో వారిని గుర్తించి పదకొండు టైటిల్స్ గా పేర్కొంటూ లేఖ అవార్డులను గత మూడేళ్లుగా అందజేయుటతో లేఖ చిత్తశుద్ధి చాటి చెబుతోంది. మరీ ముఖ్యంగా రెండు భాషల్లో పత్రిక ఠంచనుగా మన చేతుల్లో చేర్చుట మిక్కిలి అభినందనీయం. శిష్ట కరణం కులం పూర్వపు చరిత్ర గురించి కూడా ధారావాహికంగా తెల్పుట మన కులం పట్ల మనకు అభిమానం పెంపొందించుచున్నారు.

***ఆయన రాజాం ప్రాంతీయ శిష్టకరణ సంఘంతో కార్యనిర్వాహక సభ్యునిగా అనుబంధం కలిగి ఉండి, అనేక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఆయన ప్రభుత్వ మరియు ప్రైవేట్ రంగాల నుండి సుమారు 500 అవార్డులను అందుకున్నారు. ఆయన తన వృత్తిపరమైన జీవితంలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని, అలాగే రచనలు మరియు గానం కొనసాగించాలని లేఖ కోరుకుంటుంది.***

*---ఇంటర్వ్యూ చేసినవారు: జె.వి. చంద్రబాబు*

*---సంకలనం చేసినవారు: మంత్రి నరసింహారావు*

# బహిరంగ వేదిక

## ఫ్రీ శిష్ట కరణం స్టోర్స్ గ్రూప్

ఫ్రీ శిష్ట కరణం స్టోర్స్ గ్రూప్" అనే పేరుతో వాట్సాప్ గ్రూప్ ప్రారంభించబడింది. దీని ముఖ్యోద్దేశమేమంటే మన శిష్ట కరణాల వారి వద్ద ఏమైనా పాత వస్తువులు ఉంటే వాటిని అవసరమున్న మన శిష్ట కరణాలకు పూర్తిగా ఫ్రీ గా ఉచితంగా ఇవ్వటమే.

పాత వస్తువులు అంటే.. మిక్సీ, గ్రైండర్, కుర్చీలు, దివాన్ కాట్స్, సోఫాలు, రాక్స్, పుస్తకాలు, మంచాలు, డైనింగ్ టేబుల్స్, (ముఖ్యంగా రోగులకు ఉపయోగపడే కాస్త్లీ సులువుగా మార్కెట్లో దొరకని పరికరాలు వాకర్స్, రూమ్ హీటర్, మసాజ్ ఎక్విప్మెంట్ లాంటివి కూడా)..స్పేర్ గా ఉండి..మంచి స్థితి లో ఉండి మన శిష్ట కరణాల వారికి ఇవ్వదలిస్తే అడ్మిన్ గారికి తెలపండి.. ఆ విషయం గ్రూప్ లో పెడతారు..

ఈ గ్రూప్ లో సభ్యులు పాటించవలసిన నియమాలు

1) తమ వద్ద ఉన్న పాతవి వాడకుండా ఉన్న వస్తువులు ఏమన్నా ఉంటే, వాటిని ఉచితంగా మన శిష్ట కరణాలకు ఇవ్వదలిస్తే ఆ వస్తువుల వివరాలు ఈ గ్రూప్ అడ్మిన్ కి తెలియపర్చగలరు..అప్పుడు ఆ వివరాలు అడ్మిన్ గారు గ్రూప్ లో పెడతారు. మీ వస్తువుల వివరాలు కావలసిన వారు అడిగితేనే..ఒక్కరికే మీ ఫోన్ నెంబర్ ఇవ్వడం జరుగుతుంది..అలాగే అతని ఫోన్ నెంబర్ మీకు ఇవ్వడం జరుగుతుంది..ఇరువురికి ఎటువంటి disturbance ఉండదు.

2) మీరిచ్చిన వస్తువుల వివరాలు తో పాటు వాటి ఫోటో కూడా(ఒక్క) పంపండి. అలాగే మీఇంటికి వచ్చి ఆ వస్తువులు కావలసిన మన శిష్ట కరణాలవారు తీసుకు వెళతారు..మీకు ట్రాన్స్పోర్ట్ ఖర్చు ఉండదు. వస్తువులు తీసుకొదలచుకున్న వారే స్వయంగా ఇస్తున్నవారి ఇంటినుండి స్వంత ఖర్చులతో తీసుకువెళ్లాలి.. ఎట్టి పరిస్థితులలో కూడా ఇస్తున్నవారు తీసుకెళ్ళి ఇవ్వకూడదు. ఒకే ఊరు అనికాకుండా అవసరమున్న పై ఊర్లో ఉన్న శిష్ట కరణాలు కూడా తీసుకోవచ్చును.

3) వస్తువులు ఇస్తున్నవారి పేరు, అడ్రెస్, phone number.. అలాగే వస్తువులు తీసుకోబోయేవారి పేరు, అడ్రెస్, phone number లు తప్పక అడ్మిన్ గారికి తెలపాలి. అప్పుడు వారికి ఒక సీరియల్ నెంబర్ ఇవ్వడం జరుగుతుంది. ఆ వివరాలు గ్రూప్ లో (వస్తువులు తీసుకున్న తరవాత) పెట్టడం జరుగుతుంది..సమాచారం కోసం.

4) వస్తువులు తీసుకుంటున్న వారి ఆధార్ కార్డు xerox తప్పక ఇవ్వవలసి ఉంటుంది. అలాగే ఆ వస్తువులు వారి స్వంత ఉపయోగానికి తీసుకుంటున్నట్టు.. వస్తువులు ఉచితంగా ఇచ్చిన వారికి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు ఒక మెసేజ్ పెట్టాలి. వస్తువులు నచ్చితేనే పూర్తి ఇష్టం తోనే తీసుకువెళ్లాలి.

5) ఈ నిబంధనలు మీకు నచ్చినట్లయితే ఈ గ్రూప్ లో చేరవచ్చు. అయితే చేరిన ప్రతిసభ్యుడూ వారి పూర్తిపేరు (ఇంటిపేరు తో సహా), వూరు మరియు ఫోన్ నంబర్ తప్పక ఇవ్వాల్సి ఉంటుంది.

6) ఇది పూర్తిగా సేవాభావంతో ప్రారంభించిన గ్రూప్. ఎవరికీ ఎటువంటి సొమ్ములు చెల్లించక్కరలేదు. దీనిని ఎటువంటి భేషజాలు లేకుండా మనమంతా ఒక కుటుంబం అనే భావనతో చక్కగా నడుపుకుందాం.

ధన్యవాదాలు.

సదాశివుని లక్ష్మణరావు

అడ్మిన్ 9247783307

విశాఖపట్నం

12-7-2026

https://chat.whatsapp.com/EE66eGLKXly6gSk21sVa7i?s=cl&p=a&ilr=0&amv=1

## "కలుద్దాం రండి"

మేము కరణాలం..
శిష్టకరణాలం..
చిత్రగుప్తుని వారసులం.

చరిత్రలో చరితార్థులం.
కులవృత్తి లేని కులస్తులం.
కలాన్నే నమ్ముకున్న కుటుంబీకులం.
అందుకే అయ్యాం గ్రామ కరణీకులం.
సాధించాం రెవెన్యూలో పట్టీయం.
అదే మా గొప్పతనం.
మేము లేనిదే సాగదు గ్రామకంఠం;
అనిపించింది రాచరికం.
అదొక్కటే మా గొప్పతనం.

విరిసింది మా మేధో మధనం.
అందుకే అయ్యాం అయ్యవార్లం.
గ్రామంలో మేమే పెత్తందార్లం.
తగువులు తీర్చిన పెద్దవాళ్లం.
అందుకే అందుకున్నాం
ప్రశంసల పరంపరం.

మారింది ప్రభుత్వం.
రోడ్డున పడింది మా కుటుంబం.
పట్టింది తలోదారి జీవితం.
ఎక్కడెక్కడో స్థిరపడింది జీవనం.

ఎక్కడో దాగి ఉన్న అహంకారం.
అందరికీ కావాలి అధికారం.
పనైతే మాత్రం పనికిరాం.

ఎవరో చేస్తారులే అని కొందరి భావం.
కావాలంటారు అందరూ "ఐక్యం"
అయినా ముందుకు సాగనివ్వం.
పేరు పోతుందేమో అని భయం.
నాది కాకపోతే అడ్డు తగులుతాం.
ఇదే మా అనైక్యతకు నిదర్శనం.

రావాలి 'మార్పు' ఈ క్షణం.
మారాలి 'మనిషి' తక్షణం.

ఇదే కదా అవుతుంది 'ఐక్యం'.
ఇక చూసుకోండి మన 'వృద్ధి తనం.

ఇదే నేటి
"తక్షణ అవసరం".

*- బెహరా నాగభూషణరావు.*

# ఆలంబన క్షేత్రం

## డా. కనకరాజు అరికతోట విరాళాలు

1) శ్రీకాకుళం బలగ కార్పొరేషన్ హైస్కూల్ విద్యార్థుల వసతుల నిమిత్తం నైరా వ్యవసాయ కళాశాల విశ్రాంత ఆచార్యులు. కనకరాజు అరికతోట, ఉమా దంపతుల ఉదారతను చాటుకున్నారు. రూ.5, 200 విలువ చేసేవ్10 కుర్చీలను పాఠశాలకు అందజేశారు.



2) శ్రీ డా. కనకరాజు అరికతోట ప్రభాకర్ కాలనీ శ్రీకాకుళం తమ దివంగత అల్లుడు కీర్తిశేషులు సురేష్ పట్నాయక్ జ్ఞాపకం రూ. 10000/- స్థానిక శ్రీకాకుళం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో రోగుల సహాయకులకు ఆకలి తీరుస్తున్న శ్రీ సత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ మేనేజర్ కు అండ చేశారు. ఈ నిధుల ద్వారా ప్రతి ఏటా ఏప్రిల్ 12వ వారి అల్లుడు పేరిట ఆసుపత్రిలో నారాయణ సేవ నిత్యా అన్నదానం నిర్వహించనున్నారు.



3) శ్రీకాకుళం నగరంలోని బాదుర్లపేట మున్సిపల్ కార్పొరేషన్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాన్ని డాక్టర్ కనకరాజు దంపతుల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది విద్యార్థులకు ఆయన పుస్తకాలు పంపిణీ చేశారు.



4) మొదటి ఏకాదశి సందర్భంగా డా. అరికతోట కనకరాజు మరియు ఉమా రిటైర్డ్ ప్రొఫెసర్, ఏజీసీ, నైరా వారు రూ. 5000 విలువైన 30 స్టీల్ ప్లేట్లను శ్రీకాకుళం, కలెక్టర్ బంగ్లా సమీపంలోని శ్రీ కళ్యాణ్ వెంకటేశ్వర ఆలయ కార్యదర్శి బెహర నాగేశ్వరరావుకు అందజేశారు. వారు ప్రతి శనివారం ప్రజలందరికీ అన్నప్రసాదం చేస్తారు. వారికి అన్నప్రసాదం కోసం స్టీల్ ప్లేట్లు అవసరమయ్యాయి మరియు వాటిని సరఫరా చేశారు. వారు ప్రతిరోజూ ఆలయంలో సుప్రభాతం నుండి పవలింపు సేవ మరియు భజనల వరకు అన్ని సేవలను చేస్తారు. అన్నప్రసాదానికి హాజరై వడ్డించారు కూడా. కుర్మన్న పొలమ్మి ఛారిటబుల్ ట్రస్ట్ నుండి నిధులు అందాయి. (మా తల్లిదండ్రులు)



## డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు ఉచిత వైద్య సేవలు

వైద్యుల దినోత్సవం సందర్భంగా డాబా గార్డెన్స్ ప్రేమ సమాజంలో గల వృద్ధాశ్రమంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరము లో సామాజిక ప్రధాన వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు వృద్ధులను పరీక్షించి అనేక సూచనలు సలహాలు, ముందస్తు జాగ్రత్తలు చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా అక్కడి ప్రేమ సమాజంలో వృద్ధులకు గత 12 సంవత్సరముల నుండి ఉచిత వైద్య సేవలు అందించినందుకు డాక్టర్ సురేష్ బాబును ఘనంగా సన్మానించారు. తర్వాత నారాయణ సేవలో పాల్గొన్నారు.

ఇందులో భాగంగా డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే జ్వరములైన మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ జ్వరాలు, కడుపునొప్పి, వాంతులు విరోచనములు, మరియు బిపి, షుగర్, గుండె జబ్బులు ప్రజల అప్రమత్తంగా ముందే తెలుసుకోవడానికి గుర్తించి ప్రాథమిక దశలోనే వైద్యుని సంప్రదించాలని తెలిపారు, ప్రాణం పోసేది దేవుడని, ప్రాణం నిలిపేది వైద్యుడు అని అందుకే వైద్యుడిని "వైద్యో నారాయణో హరి" అని అంటారు. డాక్టర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఇది భారతదేశంలో అత్యున్నత వ్యక్తి అయినా ప్రముఖ వైద్యుడు డాక్టర్ బి సి రాయ్ జన్మదినము మరియు వర్ధంతి ఒకే రోజున అనగా జూలై 1 రావడంతో ఆయన స్మారర్థం ఈ డాక్టర్ దినోత్సవం జరుపుతారు. ఆధునిక వ వైద్యరంగము సాంకేతికంగా అభివృద్ధి చెంది అనేక ప్రాణాంతక వ్యాధులైన రోగులు మెరుగైన చికిత్స పొందుతున్నారు, క్యాన్సర్ గుండె జబ్బులు మెదడులో కణుతులు, రోబోటిక్ పద్ధతిలో మోకాళ్ళ ఆపరేషన్లు, చిన్న కోతతో శస్త్ర చికిత్సలు అనగా ల్యాప్రోస్కోపిక్ సర్జరీ జరుగుతున్నాయి. తన నిరంతర వైద్య సేవలు అన్ని విధాలుగా వేళల్లో అందుబాటులో ఉంటాయని, హాస్పిటల్ కి రాలేని వృద్ధులను అవకాశాన్ని బట్టి ఇంటికి వెళ్లి చూడడం జరుగుతుందని తెలిపారు, మరియు సురేష్ మాట్లాడుతూ ఇటువంటి వైద్య సేవలు ప్రేమ సమాజంలో గల వృద్ధాశ్రమ గల వృద్ధులకు చేయుటకు అవకాశం ఇచ్చిన ప్రేమ సమాజం కార్యవర్గానికి తన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనక, అప్పలరాజు, రాజు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలంబన క్షేత్రం

## 'మనవాళ్ళకు మనసాయం' వారి సేవా కార్యక్రమాలు

1) ఇటీవల స్వర్గస్థులైన ములగ గ్రామానికి చెందిన ఉరిటి శ్రీనివాసరావు గారి కుటుంబానికి ఆంధ్రప్రదేశ్ శిష్టకరణ సంఘం కార్యదర్శి బెలగాం జయబాబు, పార్వతీపురం శిష్ట కరణ సంఘం అధ్యక్షులు బెహరా గుంపస్వామి, కార్యదర్శి డొంకాడ లక్ష్మణరావు చేతుల మీదుగా రు.23,031/- అక్షరాలా ఇరవైమూడు వేల ముప్పై ఒక్క రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.

'మనవాళ్ళకు మనసాయం' క్రింద ఇచ్చిన పిలుపు మేరకు మన శిష్టకరణ బంధువులు స్పందించి పంపించిన 13,032/- (పదమూడు వేల ముప్పై ఒకటి) రూపాయలకు అదనంగా 'మనవాళ్ళకు మనసాయం' నిధుల నుంచి మరో 10, 000/- (పది వేలు) రూపాయలను కలిపి మొత్తం 23,031/- (ఇరవై మూడు వేల ముప్పై ఒకటి) రూపాయలను ఉరిటి శ్రీనివాసరావు గారి సతీమణి భవాని గారికి అందజేయడం జరిగింది.

జయబాబు గారి కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్వతీపురం శిష్టకరణ సంఘం కోశాధికారి అడ్డాపుశిల ఆనందగజపతిరావు, బెహరా రమేష్ పాత్రుడు, పక్కి గోపాలకృష్ణ, పక్కి రవీంద్రనాథ్, దేవుపల్లి సోమరాజు, బలివాడ చంద్రశేఖర్ పాల్గొన్నారు.



2) ఫొటోలో అమ్మాయి ఉరిటి వేణుమాధవికి పదవ తరగతిలో 574 మార్కులు వచ్చాయి. ట్రిపుల్ ఐటి సీటు వచ్చింది. జాయిన్ అవుతుందనుకున్న సమయంలో ఈమె తండ్రి ఉరిటి శ్రీనివాసరావు ఈనెల పదవ తేదీన స్వర్గస్తులయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంత బాగాలేనందున 'మనవాళ్ళకు మనసాయం' నుండి ఆ కుటుంబానికి పదివేల రూపాయలను సాయంగా అందజేశారు. దీనికి అదనంగా శ్రీ పాల్తేరు శ్రీధర్ (మధు) రు.2000/- అక్షరాలా రెండు వేల రూపాయలను అందజేశారు.



## భాసురి శ్రీనివాసరావు సేవా కార్యక్రమాలు

1) కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న శ్రీమతి మానాపురం కళ్యాణి కి శ్రీ అక్కుమహంతి రాజా రిఫరెన్స్ తో, మా నాన్న గారయిన కీర్తిశేషులు శ్రీ భాసురి వెంకటరావు గారి పేరున పెట్టిన సేవా సంఘం ద్వారా, పితృ దినోత్సవ సందర్భంగా, వారి వైద్య ఖర్చులు నిమిత్తం గ్రూప్ లో ఉన్న దాతలు ద్వారా సేకరించిన రూ. 27, 200.00 లు స్వయానా నేనే వెళ్ళి సదరు పేషెంట్ కి అందజేయడమైంది. సదరు పేషెంట్ మరియు వారి కుటుంబ సభ్యులు దాతలందరికీ పేరు పేరున ధన్యవాదములు తెలియజేశారు.



2) కే జి హెచ్ లో చికిత్స పొందుతున్న శ్రీ పట్నాయకుని రామకృష్ణ (రామతాత) గారిని పరామర్శించడం అయినది. వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వారికి సహాయార్థం గ్రూప్ లో పెట్టగానే దాతల ద్వారా డైరెక్ట్ గా వారి ఫోన్ పే కి దాదాపు 25,000 లు అందజేయడమైనది. సహాయం చేసిన దాతలు అందరికీ ధన్యవాదములు తెలియజేశారు.



- భాసురి శ్రీనివాసరావు, మ్యారేజ్ బ్యూరో రియల్ ఎస్టేట్ LIC Agent మరియు Bhasuri సేవా సంఘ వ్యవస్థాపక కార్యదర్శి (9100867857)

## ఉర్లం శివతేజ సేవలు





1) శ్రీకాకుళం నగరం అనాథకి ఉచిత రక్తనిల్వ అందించిన, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. టి. మణికంఠ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలని, సామాజిక సేవకులు ఉర్లం శివతేజ పట్నాయక్ అన్నారు. మెప్మా, నగర మునిసిపల్ పరిధిలో నడపబడుతున్న పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థ, నిరాశ్రయుల భవనంలో నివాసకుడైన ప్రసాద్ కు, శరీరంలో రక్తశాతం 5కు పడిపోవటంతో అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సిన పరిస్థితులలో, న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు మేనేజర్ డా. టి. మణికంఠ రావుకు సంప్రదించగా, వెనువెంటనే స్పందించి, ఉచితంగా రక్త నిల్వలను అందించారన్నారు.

నగర పరిధిలో అనాథులకిగాని, నిస్సహాయులు గాని, ఒంటరి మహిళలు, ఆసరాలేని వృద్ధులు, చిన్నారులు తారసపడితే సమాచారం అందించాలన్నారు. ముఖ్యంగా అనాథలు తనువుచాలిస్తే, వారి కర్మకాండలు చెయ్యటానికి సిద్ధమని, అందుకు ఇండియన్ రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన్ రావు సహాయం తీసుకుంటామన్నారు. పూర్తి వివరాలకు ఉర్లం శివతేజ పట్నాయక్ (8790944902) చరవాణిని సంప్రదించాలన్నారు.

2) గార మండలం, సతివాడ గ్రామానికి చెందిన పుట్ట జోగులు కుటుంబానికి, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి రూ.10 వేల ఆర్థికసాయం అందించింది. ఈ సందర్భంగా సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు సమాజ సేవకులు ఉర్లం శివతేజ పట్నాయక్ మాట్లాడుతూ..ఇంటికి పెద్దదిక్కు అయిన పుట్ట జోగులు గత కొంతకాలంగా బ్రెన్ స్ట్రోక్, పక్షవాతంతో బాధపడుతూ మంచానికి పరిమితమయ్యారని, భార్య కూడా అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. వృత్తి రీత్యా దినసరికూలిగా జీవనం కొనసాగించారన్నారు. ఇప్పుడు అనారోగ్యకారణంగా జీవనాధారం లేదని, ఈ కుటుంబ ఆర్థిక స్థితిగతుల కోసం రెడ్డ్ క్రాస్ ప్రతినిధి చిన్నికృష్ణ, రెడ్డ్ క్రాస్ ఎపిఆర్వో నంది ఉమా శంకర్ తెలియజేశారని, దాతలు వీరికి అండగా నిలవాలని, కనీసం ఇంటిలో బల్బులు కూడా లేవని, మందులు, వైద్య ఖర్చుల నిమిత్తం ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సేవా కార్యక్రమంలో పుట్ట జోగులు కుటుంబ సభ్యులు, సిక్కోలు స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు హరకేసం, ఇతర సభ్యుల బృందం, రెడ్డ్ క్రాస్ ప్రతినిధి చిన్నికృష్ణ, ఎపిఆర్వో నంది ఉమా శంకర్, స్థానికులు పాల్గొన్నారు.

# ఆలంబన క్షేత్రం

## మాతృభూమి సేవా సంఘం

విజయనగరం జిల్లా చీపురుపల్లి ప్రాంతానికి చెందిన శ్రీ దువ్వూరి సాయి కృష్ణ గారు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం, అక్షరకెరటం, న్యూస్ పేపర్ ఎడిటర్, కే. జే. శర్మ ద్వారా తెలుసుకొని, మాతృభూమి సేవా సంఘం దాతలు సహాయంతో నిత్యావసర సరుకులు ఇవ్వడం జరిగింది.




## శిష్టకరణం లిఫ్టింగ్ హ్యాండ్: 24వ కార్యక్రమం విజయవంతంగా ముగింపు

విశాఖపట్నం సిటీలో, కంచరపాలెంలో, రామ్మూర్తి పంతులుపేట ఏరియాలో నివాసం ఉంటున్న 24వ ఈవెంట్ బంధువైన శ్రీమతి కరకవలస రమాదేవి కి గ్రూపులో ఉన్న 44 మంది సభ్యుల ద్వారా కలెక్షన్ అయిన 33, 000/- రూపాయల అమౌంట్ ను, గ్రూప్ సభ్యులు & అడ్మిన్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ మరియు సభ్యులు కుప్పిలి అమృతరావు, మరియు బగ్గాం జోగారావు సమక్షంలో అందించడం జరిగింది. ఈ సందర్భంగా రమాదేవి గారు మాట్లాడుతూ, ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో పిల్లలిద్దరని పెంచి పోషించడం అనేది చాలా కష్టం, మరియు ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతున్న తరుణంలో, మన లిఫ్టింగ్ హ్యాండ్ తరపున సహాయం చేయడం వాళ్లకి ఎంతో ఊరటనిచ్చిందని, అందుకు మన గ్రూపు ద్వారా ఎవరైతే రమాదేవి గారికి ఆర్థికంగా సహాయం చేశారో వారందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే అడ్మిన్స్ తరపునుంచి ఆర్థికంగా సహాయం చేసిన సభ్యులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ, ముందు ముందు కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు మన లిఫ్టింగ్ హ్యాండ్ ద్వారా చేస్తూ ఎంతో మంది మన బంధువులకు ఒక మార్గదర్శకం ఒక భరోసా చూపిస్తామని తెలియజేస్తూ, ఇంతటితో 24వ ఈవెంట్ ముగించడం జరిగిందని అడ్మిన్స్ తెలిపారు.



## పాఠశాల స్టేషనరీ పంపిణీ

1) తేది 09-07-2026 న MPPS లైదాం పాఠశాల లో పనిచేసి రిటైర్ అయిన శ్రీ బలివాడ వెంకటేశ్వర్లు మాస్టారు పాఠశాల విద్యార్థులు అందరికి ఉచితంగా 4 నోట్ బుక్స్ ను పంపిణీ చేయడమైనది (ప్రతీ సంవత్సరము ఈ విధంగా పంపిణీ చేయడానికి



నిశ్చయించారు). వీరికి అభినందనలు తెలియజేద్దాం.

2) ఆనందపురం కు చెందిన మన శిష్టకరణం ప్రముఖులు, సేవా తత్పరులు, కొమ్మాది మోడల్ ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ అయిన శ్రీ గండ్రేటి తిరుమల వెంకట సుదర్శన్ పట్నాయక్ గారు వారి స్కూల్ లోని అన్ని తరగతుల విద్యార్థినీ విద్యార్థులకు తన స్వంత డబ్బులతో నోట్స్ బుక్స్ ఉచితంగా పంపిణీ చేశారు. వీరు ప్రతి సంవత్సరం ఇలా పంపిణీ చేస్తుంటారట. వీరికి అభినందనలు.


సొంత నిధులతో నోట్‌బుక్స్ పంపిణీ : కొమ్మాది హెచ్ఎం ఔదార్యం

## వియత్నాంలో సాయి పట్నాయక్ చే బాధిత పర్యాటకులకు సహాయం

వియత్నాంలో ట్రావెల్ ఏజెన్సీని నడుపుతున్న మన సిష్టీకరణం పరోపకారి శ్రీ సాయి పట్నాయక్ గారిని అభినందిద్దాం. ఇటీవల జరిగిన పడవ ప్రమాదంలో నష్టపోయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన 30 మంది పర్యాటకులు తమ తమ ఊళ్లకు సురక్షితంగా చేరుకోవడానికి ఆయన పూర్తి సహాయం అందించారు. అంతేకాకుండా, మరో ముగ్గురి పార్థివ దేహాలను స్వదేశానికి తరలించడంలో కూడా తోడ్పడ్డారు. ఆయన చేసిన కృషిని, గొప్ప సహాయాన్ని ప్రశంసిస్తూ, న్యూఢిల్లీలోని ఆంధ్ర భవన్ ప్రత్యేక కమిషనర్ శ్రీ అర్జ శ్రీకాంత్ గారు 15-7-2026 తేదీన ఆయనకు ఒక లేఖ పంపారు.

ఆయన బెంగళూరుకు చెందిన శ్రీ నిర్మల్ పట్నాయక్ గారి మేనల్లుడు.



Dr. ARJA SRIKANTH
SPECIAL COMMISSIONER
Government of Andhra Pradesh

Andhra Pradesh Bhavan
1, Ashoka Road, New Delhi-110001
Ph.: (O) 011-23387089, 23384106
E-mail: commissionerapbhavan@gmail.com

15JULY2026

Dear Shri Sai Patnaik Garu,

I wish to place on record my heartfelt appreciation and gratitude for your outstanding coordination, timely intervention, and compassionate support during the Vietnam boat tragedy. Your tireless efforts ensured the safe return of around 30 tourists to their native places and the dignified repatriation of the three mortal remains to their bereaved families.

Your continued personal care for **Shri Gelli Kishore, Machilipatnam, ** who remains critically injured, and the constant support extended to his family reflect exceptional humanity and commitment beyond the call of duty.

The Government of Andhra Pradesh has desired me to convey its sincere appreciation and best wishes for your exemplary service. Your dedication brought comfort and hope during an extremely difficult time.

May God bless you with good health, strength, and continued success in serving humanity.

With warm regards,

Yours Sincerely,
(Dr. Arja Srikanth)

TO;
Shri. Sai Patnaik,
68 Nguyễn Thị Minh Khai,
Hải Châu, Đà Nẵng 53000, Vietnam

# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## శ్రీ బెహరా భాస్కరరావును కలిసిన గాజువాక సభ్యులు



రాష్ట్ర శిష్టకరణ సాధికారిక సంఘ నాయకులు శ్రీ అక్కుమహంతి రాజా సూచనలు మేరకు శ్రీ డబ్బీరు సత్యప్రసాద్ గారి నాయకత్వములో గాజువాక శిష్టకరణ సంఘ ప్రతినిధులు మరియు అడహక్ కమిటీ సభ్యులు, గౌరవనీయులు విశాఖ శిష్టకరణ నాయకులు మరియు జనసేన పార్టీ నాయకులు అయిన శ్రీ బెహరా భాస్కరరావుని వారి స్వగృహములో మర్యాదపూర్వకంగా కలిశారు. భాస్కరరావు అందరిని సాదరంగా ఆహ్వానించారు. వారికి ప్రస్తుతం రాజా గారి నాయకత్వములో చేస్తున్న సంఘ కార్యక్రమాలు మరియు సంఘ సేవా కార్యక్రమాలు వివరించి చెప్పారు. వారు సానుకూలంగా స్పందిస్తూ అభినందించారు. అలాగే ప్రస్తుతం ఉన్న జిల్లా రాష్ట్ర శిష్ట కరణ సంఘాల పరిస్థితులు గూర్చి చెప్పారు. శిష్ట కరణ సంఘములో ఐకమత్యం కొరవడిందని వివరిస్తూ, అందరి నాయకులతో మాట్లాడి అందరిని ఒకే త్రాటిపై తీసుకొని రావలసిన బాధ్యత తమరే తీసుకురావాలని వారిని అభ్యర్థించడం అయినది. దానికి భాస్కరరావు గారు సానుకూలంగా సందిస్తూ త్వరలోనే నాయకులతో ఒక మీటింగ్ పెట్టి, ఈ సమస్యని పరిష్కరించి, అందర్నీ ఐకమత్యం చేసే బాధ్యత నాది అని చెపుతూ దానికి ప్రతి ఒక్క శిష్టకరణ సంఘ నాయకులు సహకరించాలని కోరారు. దానికి అక్కడ ఉన్న సభ్యులు అందరూ వెంటనే ఆమోదం తెలియజేశారు. పరిష్కార దిశలో ఈ రోజు నుండే పయనిద్దాం అని భాస్కరరావు గారు హామీ ఇచ్చారు. వారికి ప్రత్యేక ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో శ్రీ బలివాడ సత్యారావు గారు, శ్రీ మానాపురం గౌరీశంకర్ గారు, శ్రీ బాసంగి తిరుపతి రావు గారు, శ్రీ మానాపురం తిలక్ గారు, శ్రీ నాగుమంత్రి వెంకటేశ్వర రావు గారు, శ్రీ సాలూరు మోహన్ రావు గారు, శ్రీమతి కవిత గారు, శ్రీ కుప్పిలి గణేష్ గారు, శ్రీ భానురి శ్రీనివాసరావు గారు, శ్రీ మంత్రి రవి గారు, శ్రీ కుప్పిలి చంద్రశేఖర్ గారు మరియు కొత్తపాలెం సంఘ నాయకులు పాల్గొన్నారు.

## విశాఖ జిల్లా సంఘాల ఐక్యత కోసం సమావేశం



19-7-2026 ఆదివారం నాడు విశాఖపట్నం తోకాడ రత్నాజీ శిష్టకరణాల కళ్యాణమండపం లో గాజువాక శిష్టకరణం సంఘం తరపున శ్రీ డబ్బీరు హరి (డబ్బీరు లక్ష్మణ ధర్మ హరి కుమార్), ప్రధాన కార్యదర్శి గారి ఆధ్వర్యంలో విశాఖ జిల్లాలోని శిష్టకరణం సంఘాల ఐక్యత లక్ష్యంగా, ఒకేతాటి మీదకు తీసుకు వచ్చే దిశగా ఒక చక్కని మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరు వర్గాల అధినాయకుల్ని ఆహ్వానించారు. ఇది మంచి ప్రయత్నం అభినందించదగ్గది. శ్రీకాకుళం పట్టణం లో ఉన్న అధినాయకులు హాజరయ్యారు. రెండో అధినాయకులు జ్వరం వలన హాజరు కాలేకపోయారు. కానీ వారు ఫోన్ ద్వారా తమ సందేశాన్ని వినిపించారు. కలిసిపనిచేయడానికి సుముఖత చూపారు. ఇదెంతో ముదావహం. విశాఖ జిల్లా శిష్ట కరణాల ప్రగతికి సోపానం. త్వరలో ఐక్యతా శుభ ఫలితాలు చూడగలమని భావిస్తున్నారు. అందరూ ఆశాభావం తో ఉన్నారు.

14 స్థానిక శిష్ట కరణం సంఘాల నాయకులు హాజరయిన ఈ సమావేశం జయప్రదం గా జరిగింది. నిర్వాహకులకు అభినందనలు.

## సీతమ్మధార సంఘం వారి మెగా వివాహ్ పరిచయ వేదిక

సీతమ్మధార శిష్ట కరణం సంఘం వారి మెగా శిష్టకరణం వివాహ్ పరిచయ పరిచయ వేదిక, విశాఖపట్నం లో 13-9 -2026 ఆదివారం నాడు జరుగుతుంది.. ఆ రోజు వధూవరుల వివరాలు తో ప్రింట్ చేసిన పుస్తకం రిలీజ్ చేయబడుతుంది. ఆ రోజు ఆ పుస్తకం హాజరయిన వారికి ఇవ్వడం జరుగుతుంది..

అయితే ఆ పుస్తకం లో మీ అబ్బాయి/అమ్మాయి వివరాలు ప్రచురించబడాలంటే తప్పకుండా ఈ క్రింది ఫార్మాట్ లో seethammadharasistakaranam@gmail.com కి ఇమెయిల్ పంపించండి.
లేదా వాట్సాప్ లో అయితే ఈ వాట్సాప్ నెంబర్ 7989597809 కు వివరాలు పంపండి.

అప్పుడే మీ వివరాలు పుస్తకం లో యాడ్ చేయడం జరుగుతుంది..గమనించగలరు

SEETHAMMADHARA SISTAKARANAM ASSOCIATION
VIVAHA PARICHAYA VEDIKA - FORMAT

NAME :
SURNAME:
GOTRAM:
DATE OF BIRTH:
TIME OF BIRTH:
PLACE OF BIRTH:
STAR:
PADAM:
HIEGHT:
EDUCATION:
JOB:
PLACE OF WORK:
PACKAGE:
FATHER:
OCCUPATION:
INCOME:
PLACE:
MOTHER PARENT'S SURNAME:
CONTACT NAME:
CONTACT No.:



## సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

# గరివిడి, గుర్ల మరియు మెరక ముడిదాం మండలాలు శిష్టకరణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక



26-7-2026 ఆదివారం నాడు గరివిడి శిష్టకరణ సంఘం వారి భవనం లో గరివిడి, గుర్ల మరియు మెరక ముడిదాం మండలాలు శిష్టకరణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది.

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన గరివిడి, గుర్ల మరియు మెరక ముడిదాం మండలాల అధ్యక్షులు వాండ్రంగి వెంకటేష్ మాట్లాడుతూ శిష్టకరణ కులం ఈ సమాజంలో ఎంతో పేరు ప్రతిష్ఠలు ఉన్న కులంగా గుర్తింపబడ్డామని, అయితే ఆర్థికంగా వెనుకబాటు తనంలో ఉన్నామని, అందువల్ల కుల అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన సభ్యులందరం కృషి చేస్తాం అని, ఎవరికైనా ఎటువంటి సహాయం చేయాలన్న ముందంజలో ఉంటామన్నారు. అదేవిధంగా శిష్టకరణ కులాన్ని ఓబీసీ లో చేర్పించేందుకు అఖిలభారత, రాష్ట్ర మరియు జిల్లా శిష్టకరణ నాయకులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు.

ఈ సందర్భంగా ఎన్నికైన కార్యవర్గానికి అందరూ అభినందనలు తెలిపారు.

గరివిడి,గుర్ల మరియు మెరక ముడిదాం మండలాలు శిష్టకరణ సంఘం నూతన కార్యవర్గం:

1) గౌరవ అధ్యక్షులుగా శ్రీ వాండ్రంగి సత్యారావు,
2) అధ్యక్షులు గా శ్రీ వాండ్రంగి వెంకటేష్,
3) ప్రధాన కార్యదర్శి గా శ్రీ గండ్రేటి వెంకట రమణమూర్తి,
4) కోశాధికారిగా శ్రీ కుప్పిలి బాలాజీ,
5) కన్వీనర్ గా శ్రీ ఆర్ శ్రీనివాసరావు,
6) ఉపాధ్యక్షులుగా శ్రీ కే రామకృష్ణ,
7) ఉపాధ్యక్షులుగా శ్రీ ప్రతాప్ రావు కృష్ణ,
8) ఉపాధ్యక్షులుగా శ్రీ బంటుపల్లి పరమేశ్వరరావు,
9) సహాయ కార్యదర్శి గా శ్రీ కే సీతారామ్మూర్తి,
10) సహాయ కార్యదర్శిగా శ్రీ కే మహేష్,
11) సహాయ కార్యదర్శి గా శ్రీ పక్కి కిషోర్,
12) ఆడిట్ కమిటీ సభ్యులుగా శ్రీ వాండ్రంగి రమేష్,
13) సలహా దారులు గా శ్రీ ఆర్. నాగేశ్వరరావు,
14) సలహా దారులు గా శ్రీ డోంకాడ రామచంద్రరావు

## డా. కలాం కు నివాళి

27/07 మాజీ రాష్ట్రపతి, క్షిపణి పితామహుడు అయిన డా. ఎ.పి.జే అబ్దుల్ కలాం గారి వర్ధంతి సందర్భంగా విజయనగరం జిల్లా గ్రంథాలయ సేవా సంఘం పట్టణ శాఖ ఆధ్వర్యంలో, విజయనగరం పట్టణంలో, అయ్యన్నపేట జంక్షన్ లో ఉన్న మదర్ తెరిసా కిడ్స్ స్కూల్ లో, పట్టణ శాఖ కార్యదర్శి మరియు కిడ్స్ స్కూల్ ప్రిన్సిపల్ అయిన త్యాడ ప్రసాద్ పట్నాయక్ ఆధ్వర్యంలో, జిల్లా గ్రంథాలయ సేవా సంఘం వ్యవస్థాపకులు- అబ్దుల్ రవూఫ్, జిల్లా గ్రంథాలయ కళాశాలల కోఆర్డినేటర్ బి. రాంబద్రరాజు మరియు కిడ్స్ స్కూల్ పిల్లలు సమక్షంలో, పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రవూఫ్ గారు, అబ్దుల్ కలాం గారి సేవలు గురించి కొనియాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిడ్స్ స్కూల్ ఉపాధ్యాయినిలు శ్రావణి, తులసి తదితరులు పాల్గొన్నారు.



## అనకాపల్లి శిష్టకరణ వార్షిక సమావేశంలో ఆర్క్ ప్రసాద్ ప్రసంగం

సమాజంలో కొరవడుతున్న కుటుంబ విలువలు గురించి, శిష్టకరణం జాతి ఉన్నతికి, భవిష్యత్తుకు యువత పాత్ర గురించి జరిగిన అనకాపల్లి కేంద్ర శిష్టకరణ సమితి వార్షిక సమావేశంలో చక్కటి ప్రసంగం ఇచ్చిన శ్రీ డబ్బిరు (ఆర్క్) ప్రసాద్.




## రాష్ట్ర శిష్టకరణ సేవాసంఘం అధ్యక్షులు శ్రీ రాజా గారి కార్యక్రమాలు

రాష్ట్ర శిష్టకరణ సేవాసంఘం అధ్యక్షులు రాష్ట్ర తెలుగుదేశం శిష్టకరణ సాధికారిక సమితి అధ్యక్షులు అయిన శ్రీ అక్కుమహంతి రాజా నాయకత్వములో ముందుగా ఉదయం గాజువాకలో గాజువాక శిష్టకరణ నాయకులు శ్రీ లఖనాపురం ఉమాగారి బార్య అయిన శ్రీమతి మంగ గారి పెద్ద కర్మ కార్యక్రమమునకు హాజరై, అక్కడనుండి కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న శ్రీ పట్నాయకుని రామకృష్ణ (రామతాత) గారి వద్దకు వెళ్ళి పరామర్శించి వారికి మనోధైర్యాన్నిస్తూ మీకు మేమున్నాం అనే భరోసాను మరియు ప్రభుత్వం ద్వారా అన్ని వైద్య సదుపాయాలు అందేటట్లు చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడనుండి ఒక ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర కమిటీ మీటింగ్ కూడా ఏర్పాటు చేశారు. ఇంతే కాదు ఆయన ఆ ముందు రోజే వచ్చి శ్రీ దశమంత్రి సత్యారావు అంత్య క్రియలలో కూడా పాల్గొన్నారు. ఎక్కడో మచిలీపట్నం లో నివాసం ఉంటున్న మన శిష్టకరణ నాయకులు ఎవరికి ఏ చిన్న కష్టం వచ్చినా వర్గ విభేదాలతో సంబంధాలు లేకుండా నేనున్నాను అని భరోసా ఇస్తూ, తన వ్యక్తిగత సహాయం చేస్తూ, ప్రభుత్వ పరంగా రావలసిన సహాయం ఆయనకున్న పరపతి ద్వారా సహాయం చేయిస్తూ, శిష్టకరణ చేయూత ద్వారా అందరి సంఘ సభ్యులు ద్వారా కొంత మొత్తం సేకరించి అనేక విధాలుగా నిరుపేద కుటుంబాలను అనేక విధాలుగా ఆదుకుంటున్నారు.







# సౌభ్రాతృత్వ పుట – ఆంధ్ర ప్రదేశ్

## పెడన మహిళా విభాగం ఆధ్వర్యంలో పైడమ్మ అమ్మవారికి ఆషాఢ సారె

ది 26/07/26 కృష్ణాజిల్లా పెడన శిష్టకరణం సంక్షేమ సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో రెండవ వార్డు శివాలయం వీధిలో కొలువైన చినపైడమ్మ ఆలయం నుండి మహిళామణులు, కుల పెద్దలు, కుటుంబ సభ్యులుతో, మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో గ్రామ దేవత పైడమ్మ అమ్మవారికి ఆషాఢ సారె సమర్పణలో భాగంగా నిత్య సుమంగళి కోరే పసుపు కుంకుమలతో పాటు పెడన ప్రజల, కుల బంధువుల కుటుంబ సౌభాగ్య చలువ కోరుతూ నైవేద్య ఫలహారాలుతో సారె సమర్పించి అమ్మవారిని కుటుంబ సమేతంగా భక్తులు దర్శించి మొక్కులు తీర్చుకోవడం జరిగింది.

అనంతరం సహపంక్తి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు

ఇంతటి వైభవం శిష్టకరణం కుల బంధువులకు మరియు ప్రజలకు భక్తులకు ఆనవాయితీగా మారడం పెడన గ్రామానికి శుభపరిణామం అని హర్షం వ్యక్తం చేస్తున్నాము.

ఈ కార్యక్రమానికి మహిళా మణులు, ప్రజలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు.



## అనకాపల్లిలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం

26/07/2026 న అనకాపల్లి పట్టణంలో, స్వామి వివేకానంద ఫంక్షన్ హాల్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘం (275/2025) రాష్ట్ర కార్యవర్గ సమావేశం, రాష్ట్ర అధ్యక్షులు శ్రీ అక్కుమహంతి రాజా ఆధ్వర్యంలో, ప్రధాన కార్యదర్శి శ్రీ మానాపురం గౌరీ శంకర్ రావు అధ్యక్షతన కార్యవర్గ సభ్యులతో పాటు, వివిధ జిల్లాల నుంచి వచ్చిన అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు మరియు మన కుల బంధువులు కూడా హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ సందర్భంగా, ఇటీవల మరణించిన కీ.శే. బద్రి మహంతి వెంకటరావు గారితో పాటు ఎవరైతే మన కుల బంధువులు మరణించారో వాళ్ళందరికీ నివాళులర్పిస్తూ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. అధ్యక్షులు శ్రీ రాజా మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శిష్టకరణ సంక్షేమ సంఘాన్ని వివిధ జిల్లాలకు మరియు మండలాలకు విస్తరించాలని, అలాగే మన కుల బంధువుల్లో ఎవరైనా నిరుపేదలకు ఏమైనా తీవ్ర అనారోగ్య సమస్యలు వస్తే, వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా, మరియు శిష్టకరణ చేయూత ద్వారా తగిన ఆర్థిక సహాయాన్ని అందించడానికి కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న శిష్టకరణాలు ఐక్యంగా ఉంటే, మన ప్రధాన సమస్య అయిన ఓబీసీ సమస్యతో పాటు, కార్పొరేషన్ వంటి ఇతర సమస్యలు గురించి కూడా పోరాడి సాధించుకోవచ్చని తెలియజేశారు. సంఘం భవిష్యత్తు కార్యచరణ గురించి చర్చించడం జరిగింది. అలాగే రాష్ట్ర మహిళా సంఘం విభాగం అధ్యక్షులు- శ్రీమతి సంజుక్త పట్నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర మహిళా విభాగాన్ని కూడా వివిధ జిల్లాలకు విస్తరించి, మహిళా సమస్యలు కొరకు శిష్టకరణ సంక్షేమ సంఘం తీవ్రంగా కృషి చేస్తుందని తెలియజేశారు. అలాగే రాష్ట్ర కోశాధికారైన శ్రీమతి ఎంపి రాధా కుమారి, సంక్షేమ సంఘం యొక్క బ్యాంక్ అకౌంటు మరియు జమా ఖర్చులు వివరాలు ఈ కార్యక్రమంలో తెలియజేశారు. అలాగే ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన అనకాపల్లి సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మరియు సభ్యులకు రాష్ట్ర కార్యవర్గం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో శిష్టకరణ సంక్షేమ సంఘం కార్యవర్గ సలహాదారు శ్రీ సత్య ప్రసాద్, వైస్ ప్రెసిడెంట్స్ శ్రీ శ్రీనివాస రావు, శ్రీ వీణం శ్రీనివాస్, న్యాయ సలహాదారు శ్రీ పట్నాయకుని రామచంద్ర రావు, శ్రీ బద్రిమహంతి ఫాల్గుణ, శిష్టకరణ ఎంప్లాయిస్ అసోసియేషన్ & బిసి సంఘ నాయకులు శ్రీ బలివాడ బాలభాస్కర్, విజయనగరం జిల్లా శిష్టకరణ సంఘ నాయకులు శ్రీ బలివాడ ధనుంజయ, శ్రీ త్యాడ ప్రసాద్ పట్నాయక్, శ్రీ ఉరిటి శశిభూషన్, అనకాపల్లి శిష్టకరణ సంఘం అధ్యక్షులు శ్రీ బుజ్జి, సెక్రటరీ శ్రీ సోమశేఖర్, ఈస్ట్ గోదావరి జిల్లా అధ్యక్షులు అధ్యక్షులు శ్రీ సూర్య ప్రకాష్, కృష్ణాజిల్లా నుంచి శ్రీ వీణం సుబ్బారావు, మచిలీపట్నం పెడన నుంచి శ్రీ వీణం శ్రీనివాస్, భువనేశ్వర్ నుంచి డా. భీమారావు-ఆశాలత, మరియు గాజువాక నుంచి శ్రీ బాసంగి తిరుపతిరావు, శ్రీ బలివాడ సత్యారావు, శ్రీమతి కవిత, శ్రీ నాగు మంత్రి వెంకటేశ్వరరావు, శ్రీ మణిపాత్రుణి సత్యనారాయణ, శ్రీమతి గర్భాం విజయలక్ష్మి, మీడియా కన్వీనర్లు శ్రీ మహేంద్ర, శ్రీ వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## సౌభ్రాతృత్వ పుట – ఛత్తీస్గఢ్

### ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రికి సైరోబ్నిక్స్ వారి ఇమ్మర్సివ్ టెక్నాలజీ ఆధారిత విద్యా విధానాన్ని శైలేందర్ చే వివరణ




నిన్నటి అభ్యాస పద్ధతులతో విద్యా భవిష్యత్తును నిర్మించలేము.

ప్రపంచం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్స్, డిజిటల్ ట్విన్స్, ఎక్స్‌టెండెడ్ రియాలిటీ (XR), ఐఓటీ (IoT) మరియు ఇతర అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలను వేగంగా స్వీకరిస్తున్నందున, భవిష్యత్తులో రాబోయే అవకాశాలు మరియు సవాళ్లకు అభ్యాసకులను సిద్ధం చేయడానికి మన విద్యా వ్యవస్థ పరిణామం చెందాలి.

ఇమ్మర్సివ్ టెక్నాలజీ ఆధారిత విద్య యొక్క భవిష్యత్తు గురించి మరియు రాష్ట్రం కోసం భవిష్యత్తుకు సిద్ధంగా ఉండే ప్రతిభావంతుల పర్యావరణ వ్యవస్థను నిర్మించాల్సిన ప్రాముఖ్యత గురించి చర్చించడానికి, మా వ్యవస్థాపకులకు ఛత్తీస్‌గఢ్ గౌరవ ముఖ్యమంత్రి శ్రీ విష్ణు దేవ్ సాయి జీని కలిసే అవకాశం లభించినందుకు సైరోబ్నిక్స్ గౌరవంగా భావిస్తోంది.

సైరోబ్నిక్స్‌లో, ఇమ్మర్సివ్ లెర్నింగ్ అనేది కేవలం ఒక సాంకేతిక పురోగతి మాత్రమే కాదని, అది ఒక పరివర్తనాత్మక విధానమని మేము విశ్వసిస్తాము. ఇది విద్యార్థులను ఆచరణ ద్వారా నేర్చుకోవడానికి, నిజ జీవిత సవాళ్లను పరిష్కరించడానికి మరియు ఇండస్ట్రీ 4.0కి అవసరమైన కీలక నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడానికి వీలు కల్పిస్తుంది.

ఏఐ, రోబోటిక్స్, ఏఆర్/వీఆర్, ఐఓటీ, డ్రోన్ టెక్నాలజీ, మరియు డిజిటల్ ఫ్యాబ్రికేషన్ వంటి సాంకేతికతలను విద్యలో అనుసంధానించడం ద్వారా, కేవలం సాంప్రదాయ తరగతి గదులు మాత్రమే అందించలేని ఆచరణాత్మక జ్ఞానం, సృజనాత్మకత, నవకల్పన, మరియు సమస్య పరిష్కార సామర్థ్యాలతో మనం అభ్యాసకులను శక్తివంతం చేయగలం.

భౌగోళిక సరిహద్దులు దాటినా, ప్రతి అభ్యాసకుడికి ప్రపంచ స్థాయి సాంకేతిక విద్య అందుబాటులో ఉండేలా చూడటానికి ప్రభుత్వం, పరిశ్రమ, మరియు విద్యాసంస్థల మధ్య అర్థవంతమైన సహకారం అత్యవసరం.

నైపుణ్యం, నవకల్పన, మరియు భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌ను నిర్మించడంలో సహాయపడే ఈ ఉమ్మడి దార్శనికతకు తోడ్పడటానికి మరియు కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడానికి మేము ఎదురుచూస్తున్నాము.

భవిష్యత్తు కేవలం సాంకేతికతను నేర్చుకునే వారిది కాదు, సాంకేతికత ద్వారా నేర్చుకునే వారిది.

మరింత తెలుసుకోవడానికి: https://scirobnics.com/

*- పరుచమహంతి శైలేంద్రరావు, న్యూఢిల్లీ*

## సౌభ్రాతృత్వ పుట – ఒడిశా

### విశాఖపట్నం IEI చే డా. భీమారావు కు సత్కారం

జూలై 15న పద్మశ్రీ డాక్టర్ కె.ఎల్. రావు మరియు భారతరత్న ఎం. విశ్వేశ్వరయ్యల విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా, 'ఇన్‌స్టిట్యూషన్ ఆఫ్ ఇంజనీర్స్ (ఇండియా) - విశాఖపట్నం లోకల్ సెంటర్' (IEI VLC) కాన్ఫరెన్స్ హాలులో డాక్టర్ (ప్రొఫెసర్) రఘుపాత్రుని భీమ రావు సత్కరించబడ్డారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్, గౌరవ కార్యదర్శి, మాజీ ఉపాధ్యక్షుడు, మాజీ కౌన్సిల్ సభ్యులు మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.




### ఒడిశా గవర్నర్‌తో మర్యాదపూర్వక భేటీ



11-7-2026 నాడు భువనేశ్వర్ లోని గౌరవ ఒడిశా గవర్నర్ శ్రీ కంభంపాటి హరిబాబు ని లోక్ భవన్ లోని వారి ఛాంబర్ లో మర్యాదపూర్వకం గా కలిసి దుశ్శాలువతో సత్కరించడం జరిగింది. విశాఖపట్నం కు చెందిన బీజేపీ సీనియర్ నాయకురాలు శ్రీమతి కూరాడ పావని తో వీరిని కలిసిన బృందం లో మన శిష్టకరణం జాతీయనాయకులు AISKA చీఫ్ అడ్వైజర్, భువనేశ్వర్ కు చెందిన డా. రఘుపాత్రుని భీమారావు, విశాఖపట్నం కు చెందిన బీజేపీ నాయకులు శ్రీ సన్ మూర్తి, శిష్టకరణ సంఘ ప్రతినిధులుగా వారిని కలిసి త్వరలో జరగబోయే మన AISKA శతాబ్ది ఉత్సవాలకు ఆహ్వానం తెలపడం జరిగింది.

ప్రముఖులు శ్రీ డాక్టర్ రఘుపాత్రుని భీమారావు సంఘ అభివృద్ధికి చేస్తున్న కృషిని తెలపడం జరిగింది. ఒడిశా లో ఉన్నత స్థాయిలో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ చేసిన శ్రీ రఘుపాత్రుని భీమారావు కి పద్మశ్రీ పురస్కారానికి ఎంపిక చేయాలని కూడా గవర్నర్ గారిని అభ్యర్థించడం జరిగినది. లోక్ భవన్ లో మన బృందం సభ్యులకు అతిథి మర్యాదలకు లోటు లేకుండా ఏర్పాట్లు చేయబడ్డాయి.

తదుపరి శ్రీమతి కూరాడ పావని కి డా. భీమారావు దంపతులు వారి స్వగృహంలో సత్కరించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.


# Kalam Snehitulu

## చిత్ర కవితలు – జులై 2026


గ్రూప్ నియమానుసారం ప్రతి బుధ వారం చిత్ర కవితలు జరుగుతాయి. సభ్యులు ఒక చిత్రాన్ని చూసి, ఆలోచనాత్మకంగా వ్యక్తీకరించిన కవితలను 10 పంక్తులకు మించకుండా రాయాలి. జులై - 2026 నెలలో చిత్ర కవితలు కార్యక్రమానికి ఇచ్చిన చిత్రాలు ఇక్కడ ఉన్నాయి.

*- గౌరిప్రసాద్ కరకవలస, చిత్రకవిత నిర్వాహకుడు*
*అడ్మిన్స్ బృంద, కలం స్నేహితులు కళావేదిక*











## సాహితిరంగం లో శిష్టకరణములు

1) శ్రీ వంశీ రామరాజు గారికి, శ్రీ శేఖరమంత్రి ప్రభాకర్ తన పుస్తకం ‘కిరణకిమ్మీరం’ సమర్పిస్తున్న దృశ్యం 8-7-26, విశాఖ లో.



2) కొణిదెల సాహిత్య వేదిక వారి సత్కారం శేఖరమంత్రి ప్రభాకర్ గారికి విశాఖపట్నం సభలో 11-7-2026.



3) శ్రీ డబ్బీరు ప్రభాకర్, రాయపూర్ విశాఖ పర్యటనలో, శ్రీ కరకవలస గౌరీప్రసాద్ తో కలిసి గాజువాక శిష్టకరణ సమాజ సభ్యుల ఆత్మీయసత్కారం.



## మన యూట్యూబర్లు

# విజయ్ పక్కి సైన్స్ & టెక్నాలజీ యూట్యూబ్ ఛానల్

25ఏళ్ల అనుభవం గల జర్నలిస్ట్ విశ్లేషణలో సైన్స్ & టెక్నాలజీ కథనాల కోసం నా Venutruth యూట్యూబ్ ఛానల్ ఫాలో అవండి.

ఈ ఛానెల్‌ను విశాఖపట్నానికి చెందిన శ్రీ విజయ్ పక్కి నిర్వహిస్తున్నారు.

ఆయనకు https://www.facebook.com/venutovenu అనే ఫేస్‌బుక్ పేజీ కూడా ఉంది, దీనికి 3.6K కు పైగా ఫాలోయర్స్ ఉన్నారు.



# తిరుమలరావు రచించి నటించిన దీని “తస్సదియ్య” అనే పాట

శ్రీ కుదమ తిరుమలరావు రచించి నటించిన “దీని తస్సదియ్య, రాములోరి గుడి దగ్గర కళకళలాడుతుంది” అనే పాట యూట్యూబ్లో వచ్చింది. ఇక్కడ ఇచ్చిన లింక్ ఓపెన్ చేసి మీరు చూడవచ్చు.

https://youtu.be/w73fJNQqhH0







## వ్యవస్థాపక సీమ

# నెస్లే పంపిణీ వ్యాపారం ప్రారంభం

2-7-2026 నాడు, పార్వతీపురం పట్టణంలో పోలీసు స్టేషను వీధిలో M/S జేకేస్ ఎంటర్ ప్రైజెస్ పేరుతో Nestle Products పార్వతీపురం మన్యం జిల్లా డిస్ట్రిబ్యూషన్ వ్యాపారాన్ని ప్రారంభించారు మన శిష్టకరణ వ్యాపారవేత్త శ్రీ కుప్పిలి జయకుమార్. ఈ సందర్భంగా మన శిష్ట కరణం ప్రముఖులు, ఆంధ్ర ప్రదేశ్ శిష్టకరణం సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ బెలగాం జయప్రకాష్ నారాయణ్ (జయబాబు) ముఖ్య అతిధి గా పూజలో పాల్గొని ప్రథమ కొనుగోలుదారు గా శుభాకాంక్షలు అందజేశారు.



హృదయపూర్వక అభినందనలు. మీ వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాము.

# OURRAYA.COM for Wedding shooting

శ్రీ కాంతిమహంతి సాయి అజయ్ పట్నాయక్ వివాహ సంబంధిత షూటింగ్ల కోసం "OURRAYA.COM" పేరుతో ఒక కొత్త సంస్థను ప్రారంభించారు.




ఈ విషయాన్ని ఆయన తండ్రి శ్రీ కె. నాగేంద్ర తెలియజేస్తూ, సాయి అజయ్ రూపొందించిన వీడియోలు మరియు ఫోటోలను వీక్షించాలని, అలాగే షూటింగ్ల కోసం ఆయనను సంప్రదించాలని వారు కోరారు.

https://www.instagram.com/reel/Dazlw3dOHol/?igsh=ZjQzOXpqemhrMWJm

# జె.ఈ.ఈ మరియు నీట్ పరీక్షలకు బొబ్బిలి పట్టణంలో వేద అకాడమీ

విజయనగరం జిల్లా బొబ్బిలి పట్టణంలో శ్రీ వేద అకాడమీ వారు నాలుగవ తరగతి నుండి 10 వ తరగతి విద్యార్థులకు ఐ.ఐ.టీ -జె.ఈ.ఈ మరియు నీట్ పరీక్షలకు ఫౌండేషన్ కోర్సు నిర్వహిస్తున్నారు. శ్రీ ఉరిటి వర హరి కృష్ణ ఉదయం 6 గంటల నుండి 7-30 గంటలవరకు ఒక బ్యాచ్ మరియు సాయంత్రం 6-30 గంటల నుండి 8 గంటల వరకు రెండో బ్యాచ్ లు నిర్వహిస్తున్నారు. మీకు వీలైన బ్యాచ్ లో చేరండి. ఫోన్ నంబర్ 8886888063 ను సంప్రదించండి. వీరి అకాడమీ దినదినాభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాము.



# Vivaha Vedika



## Vivaha Vedika
## వివాహ వేదిక

వివహ వేదిక లేఖ తరపు నుండి ఒక వినూత్న ప్రయత్నం. పెళ్లి సంబంధాలు ఒక సున్నితమైన విషయం గనుక మేము కొంత జాగ్రత్తతో వ్యవహరించడానికి ప్రయత్నిస్తున్నాము. మేము కేవలం కొద్దిమంది భావి వధూవరులతో ప్రారంభిస్తున్నాము. ఏవైనా దోషాలు, మినహాయింపులు లేదా తప్పు సమాచారం ఉంటె మమ్మల్ని మన్నించండి. సమయం వెళుతున్న కొద్దీ ఈ ప్రయత్నాన్ని మరింత మెరుగుపడతాం.

## భావి వధూవరులు



| | |
|---|---|
| పేరు | ఆదిత్య కుమార్ |
| ఇంటిపేరు | కోర్లాం |
| తండ్రి పేరు | కెవిఆర్ మూర్తి |
| గోత్రం | కుషోకా |
| పుట్టిన తేది | 7-Jan-1990 |
| నక్షత్రం | కృతిక |
| ఎత్తు | 5' 9" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి బజాజ్ అలయన్స్ |
| పనిచేసే స్థలం | తగరల్లు |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | ధీరేంద్రనాథ్ |
| ఇంటిపేరు | పట్నాయక్ |
| తండ్రి పేరు | సోమేశ్వరరావు రావు |
| గోత్రం | కశ్యప్ |
| పుట్టిన తేది | 7-Feb-2026 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 8" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి ఐబిఎం |
| పనిచేసే స్థలం | బంగళూర్ |
| విద్యార్హత | MCA |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | సాయి ప్రవీణ్ |
| ఇంటిపేరు | దీప్తిమహంతి |
| తండ్రి పేరు | డివివి లక్ష్మీ నారాయణ |
| గోత్రం | నాగసిర |
| పుట్టిన తేది | 27-Jul-1988 |
| నక్షత్రం | మూల |
| ఎత్తు | 5' 6" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | BE / B.TECH |
| ప్రాధాన్యత | |



| | |
|---|---|
| పేరు | శ్రావణ పట్నాయక్ |
| ఇంటిపేరు | రేంపిల్లి |
| తండ్రి పేరు | ఆర్.బాలకృష్ణ పట్నాయక్ |
| గోత్రం | గౌతమి |
| పుట్టిన తేది | 30-Aug-1995 |
| నక్షత్రం | చిత్త |
| ఎత్తు | 5' 3" |
| రంగు | తెలుపు |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి సింక్రోనీ ఫైనాన్షియల్ |
| పనిచేసే స్థలం | హైదరాబాద్ |
| విద్యార్హత | B.SC |
| ప్రాధాన్యత | చూడటానికి అందంగా ఉండాలి, బీటెక్, నెలకు లక్ష |

| | |
|---|---|
| పేరు | భార్గవ్ సాయి |
| ఇంటిపేరు | చిగురువాడ |
| తండ్రి పేరు | సి. సుధాకర్ సాయి |
| గోత్రం | కశ్యప మహర్షి |
| పుట్టిన తేది | 14-Sep-1994 |
| నక్షత్రం | పూర్వాషాఢ |
| ఎత్తు | |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి జిఫిల్నో ప్రైవేట్ లిమిటెడ్ |
| పనిచేసే స్థలం | బెంగళూరు |
| విద్యార్హత | ME / M.TECH |
| ప్రాధాన్యత | |

| | |
|---|---|
| పేరు | వైష్ణవి |
| ఇంటిపేరు | కరకవలస |
| తండ్రి పేరు | సోమేశ్వరరావు పట్నాయక్ |
| గోత్రం | గౌతమస |
| పుట్టిన తేది | 7-Feb-2026 |
| నక్షత్రం | |
| ఎత్తు | 5' 3" |
| రంగు | |
| వృత్తి | ప్రైవేట్ ఉద్యోగి |
| పనిచేసే స్థలం | న్యూయార్క్, యుఎస్ఎ |
| విద్యార్హత | MBA |
| ప్రాధాన్యత | |




### మరిన్ని ప్రొఫైల్స్ ఆన్ లైన్ లో

ఈ పేజీలో కొన్ని ప్రొఫైల్స్ మాత్రమే ఇవ్వడం జరిగింది, కేవలం మీకు ఒక అవగాహన ఇవ్వడానికే. ఇంకా అనేక ప్రొఫైల్స్ కొరకు సందర్శించండి:

https://skiv.online/VivahaVedika/

SISTAKARANAM IKYAVEDIKA
ONE DIGITAL PLATFORM FOR ALL SISTAKARANAMS

*వివరాలకు సంప్రదించండి: నరేష్ దశిమంత్రి - 96405 67625*

# ప్రతిభాస్థలి

## శిష్ట కరణం కల్చరల్ టాలెంట్స్ గ్రూప్ వారి ఆధ్వర్యంలో ఘనంగా ఆన్లైన్ సాంగ్స్ పోటీ


2026 జూలై 5 మరియు 6 తేదీలలో రెండు రోజుల పాటు, ఆన్‌లైన్‌లో (జూమ్ మరియు గూగుల్ మీట్ ప్లాట్‌ఫామ్‌లలో) సాంగ్స్ పోటీ నిర్వహించబడింది. సుమారు 40 మంది పోటీదారులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. శ్రీ వాడాడ ఉమామహేశ్వరరావు గారు మరియు శ్రీ సదాశివుని లక్ష్మణరావు గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సాంగ్స్ పోటీలో 34 మంది గాయకులు పాల్గొన్నారు. ఈ పోటీకి డాక్టర్ చౌదరి ప్రసాద్ గారు న్యాయనిర్ణేతగా వ్యవహరించగా, శ్రీ సత్య ప్రసాద్ గారు మరో పరిశీలకునిగా ఉన్నారు.

వారి ప్రదర్శన ఆధారంగా న్యాయనిర్ణేతలు మరియు కన్వీనర్లు ఈ 34 మంది పోటీదారులకు ఈ క్రింది విధంగా ర్యాంకులు ఇచ్చారు. ఈ మొట్టమొదటి సాంగ్స్ పోటీ విజేతలందరికీ మా అభినందనలు. పోటీలో పాల్గొన్న నలుగురు అతి పిన్న వయస్కులకు ప్రోత్సాహకంగా, త్వరలో నగదు బహుమతులు ప్రకటించనున్నాము. ధన్యవాదాలు.

న్యాయనిర్ణేత గా వ్యవహరించిన డా. చౌదరి ప్రసాద్ గారికి, పరిశీలకుడు గా వ్యవహరించిన శ్రీ సత్య ప్రసాద్ గారికి మా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము. ఈ మొట్టమొదటి పోటీ జయప్రదం చేసినందుకు పాల్గొన్నవారందరికీ మా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాము.

విజేతల లిస్ట్:

01. N K ప్రవీణ్, USA
02. పక్కి రాగచంద్రిక, వరంగల్
03. మిస్. B జాహ్నవి, ఖరగ్‌పూర్
04. M.P. అనురాధ, వైజాగ్
05. మిస్ ఎన్ దీక్షిత, USA
06. ఆర్తి పట్నాయక్, రాయ్‌పూర్
07. భారతి పాత్రో, వైజాగ్
08. N. శ్రీధర్, రాయ్‌పూర్
09. ఎన్. తన్విశ్రీ, రాయ్‌పూర్
10. C. M మోహన్ పట్నాయక్, రాయ్‌పూర్
11. N శ్యామల, రాయ్‌పూర్
12. N. N రావు బాబ్జీ, రాయ్‌పూర్
13. డబ్బిరు రాజ్‌గోపాల్ పట్నాయక్, రాయ్‌పూర్
14. బి వేణుగోపాలరావు, వైజాగ్
15. C. M శ్రీదేవి, రాయ్‌పూర్
16. ఆదివిష్ణు వందన, వైజాగ్
17. శ్రీమతి ప్రేమ, వైజాగ్
18. డి రామ సత్యా దేవి, సికింద్రాబాద్
19. కొండదాడి హాసిని, ఆమదాలవలస
20. పక్కి మాలతి, కోల్‌కతా
21. కూరడ సాయి అంబిక, హైదరాబాద్
22. స్మిత డబ్బీరు, వైజాగ్
23. ఎన్ సౌజన్య, శ్రీకాకుళం
24. ఎన్ అరుణ కుమారి, ఖరగ్‌పూర్
25. కొండవలస అభిలాష్ కుమార్, కాకినాడ.
26. రాజు మంత్రి, రాయ్‌పూర్
27. మక్కువ కె కుమారి, హైద్
28. డాక్టర్ బి. మౌనిక, వైజాగ్
29. బి ఉమామహేశ్వరరావు, శ్రీకాకుళం
30. ఎం. పి. ఎస్. వకుళ, హైదరాబాద్
31. బి. వెంకటేశ్వర్ రావు, VZM
32. బి రాజేంద్ర ప్రసాద్, వైజాగ్
33. Ch శ్రీదేవి రాయ్‌పూర్
34. బి జగదీష్, రాయ్‌పూర్




- వాడాడ ఉమామహేశ్వరరావు, విశాఖపట్నం

- సదాశివుని లక్ష్మణరావు, విశాఖపట్నం

12-7-2026

# ప్రతిభాస్థలి

## రాహుల్ రూపొందించిన జానకి ఈక సూక్ష్మ కళాకృతి

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రఖ్యాత సూక్ష్మ చిత్రకారుడు రాహుల్ వాడడ, 'గాన కోగిల'గా సుపరిచితురాలైన దిగ్గజ నేపథ్య గాయని శ్రీమతి ఎస్. జానకి గారికి ఒక విశిష్టమైన నివాళిని సృష్టించారు.


ఈ చిత్రకారుడు యాక్రిలిక్ రంగులను ఉపయోగించి, ఒక సహజమైన కాకి ఈకపై జానకి గారి చిత్రపటాన్ని అత్యంత సున్నితమైన వివరాలతో చిత్రించారు. తేలికైన, స్వేచ్ఛాయుతమైన, మరియు దివ్యమైన ఆమె స్వరానికి ప్రతీకగా నిలిచేందుకు, ఆ సున్నితమైన ఈక ఒక పరిపూర్ణమైన కాన్వాస్‌గా ఉపయోగపడుతుంది. ఈ కళాఖండంలో జానకి గారు మైక్రోఫోన్‌తో, చుట్టూ సంగీత స్వరాలు మరియు ఒక పక్షితో కనిపిస్తారు. ఈ అంశాలు సంగీతం మరియు ప్రకృతితో ఆమెకు జీవితాంతం ఉన్న అనుబంధానికి ప్రతీకగా నిలుస్తాయి. చిత్రించడానికి సవాలుగా ఉన్న ఈ ఉపరితలంపై కూడా, ప్రతి హావభావం మరియు ప్రతి వివరానికి అత్యంత కచ్చితత్వంతో జీవం పోశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కళాభిమానులు మరియు సంగీత ప్రియుల నుండి ఈ నివాళి కళాఖండం విశేష ప్రశంసలు అందుకుంటోంది.



## తాజా చిత్రంలో నటుడు బెలగాం చంద్రశేఖర్

మన్యం జిల్లా పార్వతీపురానికి చెందిన నటుడు శ్రీ బెలగాం చంద్రశేఖర్ చలనచిత్ర రంగంలో మరో అవకాశాన్ని సొంతం చేసుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణంలో, హీరో శ్రీ విష్ణు ప్రధాన పాత్ర గా నటిస్తున్న తాజా చిత్రంలో ఆయన కానిస్టేబుల్ పాత్రలో నటించారు. ఈ చిత్రానికి దర్శకుడిగా రామ్ అబ్బరాజు. విశాఖపట్నంలోని హవా మహల్ పరిసరాలు, మహారాణిపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద కీలక సన్నివేశాలను షూటింగ్ సందర్భంగా పోలీసు యూనిఫాంలో బెలగాం చంద్రశేఖర్ నటించిన సన్నివేశాలు చిత్రీకరించారు. మైత్రి మూవీ మేకర్స్ ఎగ్జిక్యూటివ్ మేనేజర్ చైతన్య రాజు సమన్వయంతో షూటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా దర్శకుడు రాజు, హీరో శ్రీ విష్ణు తో కలిసి బెలగాం చంద్రశేఖర్ దిగిన ఫోటోలు ఆకట్టుకుంటున్నాయి. ఈ అవకాశం తన సినీ ప్రయాణము లో మరో ముందడుగుగా నిలుస్తుందని శ్రీ బెలగాం చంద్రశేఖర్ ఆనందం వ్యక్తం చేశారు. వారికి లేఖ శుభాకాంక్షలు.




## సినీ పరిశ్రమలో మన గాయకుడు భరద్వాజ్

హైదరాబాద్‌లోని సినీ పరిశ్రమలో గాయకుడిగా మరియు సంగీతకారుడిగా పనిచేస్తున్న, టెక్కలికి చెందిన మన శిష్టకరణం గాయకుడు శ్రీ భరద్వాజ్ కృష్ణ బెహరాను అభినందిద్దాం.

ఆయన 'RRR' చిత్రంలోని గాయకుల బృందంలో సభ్యుడిగా ఉండటమే కాకుండా, 'సన్‌రైజర్స్ హైదరాబాద్' థీమ్ సాంగ్‌లో కూడా కీలక పాత్ర పోషించారు.

https://www.instagram.com/reel/DZ5EQBdJoev/?igsh=dWx3M251dmF6dmZu



## కె.పి. పట్నాయక్ యొక్క 'జానకి' సజీవ కళాఖండం

శ్రీ రఘుపాత్రుని కృష్ణ పట్నాయక్ ఒక ప్రఖ్యాత కళాకారుడు మరియు ఆలయ విగ్రహ శిల్పి (స్థపతి). దివంగత గాయని ఎస్. జానకి గారికి నివాళిగా ఆయన గీసిన చిత్రం ఎంతో సజీవంగా ఉంది.



# భువన కరణం


## దివంగత దిగ్గజ నాయకుడు శ్రీ వెంకట రావు శతజయంతి ఉత్సవాలు

12-7-2026 నాడు హైదరాబాద్ కోకాపేట లోని లెజెండ్ ఛైమ్స్ లో కీ శే శ్రీ శేఖరమంత్రి వెంకటరావు గారి శత జయంతి కార్యక్రమం వారి అబ్బాయిలు అయిన శ్రీ నరసింహ మూర్తి, శ్రీ విద్యా సాగర్, శ్రీ త్రినాథ శ్రీధర్, శ్రీ ఆనంద్ స్వరూప్ మరియు శ్రీ భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి మన AISKA అధ్యక్షులు శ్రీ డబ్బీరు వెంకట కృష్ణారావు, లేఖ వ్యవస్థాపక ప్రచురణకర్త శ్రీ నరహరినాథ్ శేఖరమంత్రి, శ్రీ శరత్కవి, శ్రీ తిరుపతిరావు శ్రీ విద్యాసాగర్ హాజరైరి. AP-SKA హైదరాబాద్ (Reg No 88/1965) సంఘం వ్యవస్థాపక సభ్యులలో ఒకరైన కీ శే వెంకట్రావు గారు శిష్ట కరణం సంఘానికి చేసిన విశేష సేవలు గుర్తుతెచ్చుకుంటూ నివాళులు అర్పించారు. వీరికి అభినందనలు తెలియజేద్దాం.




## 1941 లో దేవాలయం ట్రస్టీ



ఈ పత్రం కమిషనర్ ఎండోమెంట్ బోర్డు మద్రాస్ వారి లెటర్ డేటెడ్ 12-9-1941 టు వైజాగ్ డిస్ట్రిక్ట్ అండ్ చికాకోల్ ఎంక్వైరీ ఆఫీసర్. ఎండల మల్లికార్జునస్వామి దేవస్థానం లో జరిగిన అవకతవక గురించి ట్రస్ట్ మెంబర్లు ఇద్దరికీ, అర్చకుడికి నోటీస్ లు పంపారు అసిస్టెంట్ ఇన్స్పెక్టర్. చికాకోల్ వారికి, జమీందారు టెక్కలి ఎస్టేట్ వారికి కూడా పంపారు. ఇది నియామకపత్రం కాదు కానీ అప్పుడు మన శిష్టకరణం ప్రముఖులు, వైజాగ్ జిల్లా టెక్కలి తాలూకా టెక్కలి పట్టణం వాస్తవ్యులు, శ్రీ గజరావు నీలకంఠ పట్నాయక్ గారు, రావివలస శ్రీ ఎండల మల్లిఖార్జున స్వామి వారి దేవాలయం కు ట్రస్టీ (ధర్మ కర్త) గా సేవలందించినట్టు తెలుస్తోంది.

*- సదాశివుని లక్ష్మణరావు*

# ఆరోగ్యమస్తు

## జూనోటిక్ వ్యాధులపై ప్రాథమిక అవగాహన అవసరము - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు

ప్రపంచ జూనోసిస్ దినము సందర్భంగా సామాజిక ప్రజా వైద్యులు డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు మాట్లాడుతూ జంతు సంబంధిత వ్యాధులు తీసుకొనవలసిన జాగ్రత్తలు గూర్చి ఈ క్రింది విధంగా తెలియజేశారు.

ఈ భూమి మీద మానవుని మనుగడ ప్రారంభించినప్పటి నుండి నేటి వరకూ మనిషి జంతువుల మీద పక్షుల మీద అనేక అవసరాల నిమిత్తం ఆధారపడ్డాడు. అనగా గుడ్లు పాలు, ఇలా వాటి మాంసము వాటి చర్మం ఇలా అనేక ఉపయోగాలు మానవుడికి ఉన్నాయి, మూగ జీవాల పెంపకం లో అవగాహనతో పాటు అప్రమత్తత కూడా అవసరము, అదే సమయంలో అనేక వ్యాధులు కూడా జంతువుల నుండి పక్షుల నుండి మనుషులకు సంక్రమిస్తాయి. అందులో అవి ఏవి అనగా టీబీ, ఆంత్రాక్స్, ప్లేగు, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, పిల్లోస్ బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధులు. ప్రపంచంలో ఐదు మిలియన్ల జనం జూనోసిస్ వ్యాధుల వల్ల చనిపోతున్నారు.

జంతువుల నుండి మనుషులకు వచ్చే వ్యాధులను జూనోసిస్ వ్యాధులని అంటారు. ప్రతి సంవత్సరము జూలై నెలలో పశు వైద్య నిపుణులు ఈ జూనోసిస్ వ్యాధులను గురించి అవగాహన సదస్సు పెట్టి అనేక మందికి జంతువులను ఎలా పెంచాలి, వాటి వలన వచ్చే వ్యాధులు నివారణ చర్యలు, జాగ్రత్తలు గురించి తెలియజేస్తారు. ఎక్కువగా పెంపుడు జంతువులతో మానవుడు పూర్తిగా కలిసి ఉండడం వల్ల అనేక వ్యాధులు వస్తాయి. జంతువుల నుండి మనుషులకు వచ్చే వివిధ వ్యాధులు వివిధ రకాలు బాక్టీరియా, వైరస్ లేదా పరాన్నజీవులు, ఫంగస్, అలాగే మిక్సిడ్ ఇన్ఫెక్షన్స్ మొదలగునవి. లూయీ పాశ్చర్ 1885 సంవత్సరంలో రాబిస్ వ్యాక్సిన్ కనుగొన్నాడు. దానికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఈ జూనోసిస్ డే జూలై 6న జరుపుతారు. మనిషి అవగాహన లేకుండా పెంపుడు జంతువులను పెంచకూడదు. ఈ జూనోటిక్ వ్యాధులలో రాబిస్ అత్యంత ప్రమాదకరమైన ప్రాణాంతకమైన వ్యాధి. కుక్కల వలన గజ్జి ప్రామిస్, రాబిస్ వ్యాధి వచ్చును. అలాగే పిల్లులు వలన వాటి వెంట్రుకల వలన ఎక్కువ ఎలర్జీ అనగా రొంప, దగ్గు, ఆయాసం వచ్చును. గొర్రెలు మేకలు వంటి గడ్డి తినే జంతువుల నుండి ఆంత్రాక్స్ వచ్చును. మూగ జీవాల పెంపకం లో అత్యంత జాగ్రత్త అవసరము. పశుపక్ష్యాదులతో మెలిగే పశువైద్యులు, రైతులు, పెంపుడు జంతువులతో సన్నిహితంగా ఉండే వారికి ఎక్కువగా ఈ వ్యాధులు వస్తాయి. ఆధునిక సమాజంలో ప్రతి ఇంటిలోను ఈ పెంపుడు జంతువులు ఆరోగ్యం విషయంలో జాగ్రత్త తీసుకోకపోతే మన ప్రాణాలకు ముప్పు తప్పదు. ముఖ్యమైన జాగ్రత్తలు ఏమనగా ఈ పెంపుడు జంతువులకు రెండు మూడు రోజులకు ఒక సారి స్నానం చేయించాలి. పెంపుడు జంతువులకు వ్యాక్సిన్ వేయించాలి. ఎప్పుడు జంతువులతో పడుకోవడం గానీ ముద్దులు పెట్టడం గానీ చేయకూడదు. పెంపుడు జంతువులను తాకిన తర్వాత మన చేతులను శుభ్రపరుచుకోవాలి.



పై విధంగా సమాజ సేవలో భాగంగా - సామాజిక ప్రజా వైద్యులు - డాక్టర్ కుప్పిలి సురేష్ బాబు పెంపుడు జంతువుల పెంచడం పై పూర్తి అవగాహన ఏర్పడించారు.

# ఐక్యవేదిక విశేషాలు

## నామినేషన్ల ప్రక్రియ ఈ రోజే ప్రారంభం!

'లేఖ అవార్డ్స్-2026' కోసం నామినేషన్లు దాఖలు చేయడం ప్రారంభించడానికి ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న సమయం వచ్చేసింది!

ఈ రోజు ఉదయం 11:00 గంటలకు నామినేషన్ల ప్రక్రియ మొదలవుతుంది; 23 ఆగస్టు 2026 అర్ధరాత్రి వరకు నామినేషన్లను దాఖలు చేయవచ్చు.

నామినేషన్ల యాప్ లింక్:
https://www.omnibiz.in/LekhaAwards2026/




## హైదరాబాద్‌లో SKIV క్రీడలు

జులై 25, 2026న సికింద్రాబాద్‌లోని నేరేడ్‌మెట్‌లోని రుద్ర స్పోర్ట్స్ అకాడమీలో యువ శిష్టకరణాలు బ్యాడ్మింటన్ మరియు క్రికెట్ ఆడారు. క్రికెట్‌లో, స్వరూప్, మోహిత్, కార్తీక్, యతిన్, శుశ్రుత్, సత్యగోపాల్ & అనిల్‌ల బృందం సత్యానంద్, రమాకాంత్, దాశిరత్, హేమంత్, దసరద్, హేమాన్త్‌క్, పట్నాత్, అనంత్‌లతో 2 మ్యాచ్‌లు ఆడారు. ఒక్కో జట్టు ఒక్కో మ్యాచ్ గెలిచింది. ఈ కార్యక్రమం శిష్టకరణం ఐక్యవేదిక సభ్యులు నరేష్ , నరహరినాథ్ , వంశీ, హర్ష, ఆశిష్ , గౌరాంగోలు నిర్వహించారు.





## An Appeal

It is our earnest appeal to all community members to provide financial support for Ikyavedika activities. Any amount would be of great help to our team. Remittances can be made in any of the methods, given alongside.

*Note: Committed to transparency, Ikyavedika's Financial Reports are available for public perusal here.*

Scan & Pay

UPI: sistakaranamikyavedika@cnrb

A/c Transfer
Name: Sistakaranam Ikyavedika
Bank: Canara Bank
Branch: Hyderabad Gauthamnagar
Account No.: 120031417406
IFSC: CNRB0008686

## How to subscribe to Lekha

Every month, on the first Sunday, Sistakaranam Lekha is posted in over 100 Sistakaranam Whatsapp groups. You can now subscribe for your personal copy (presently free) of the monthly Sistakaranam Lekha (English and Telugu).

1) If you are not a member of any Sistakaranam Whatsapp group, we can send Lekha every month to your personal whatsapp number. Please reach out to Sadashivuni Lakshmana Rao on 92477 83307.

2) If you are not having any WhatsApp number, we can send Lekha every month to your personal email. As on date we are sending to 19 email subscribers registered with us. Please reach out to us at lekha@skiv.online.

You may note that Sistakaranam Lekha is also posted every month on the Facebook page and the Website archives of Sistakaranam Ikyavedika.

# ఐక్యవేదిక విశేషాలు

## ఐక్యవేదిక బృందం

| బృంద సభ్యులు | | లేఖ వార్తాపత్రిక | లేఖ అవార్డ్స్ | టెక్నాలజీ & సోషల్ మీడియా | స్పోర్ట్స్ & ఇతర కార్యకలాపాలు |
|---|---|---|---|---|---|
| ఎస్ నరహరినాథ్ | 9881403533 | వ్యవస్థాపక ప్రచురణకర్త | ప్రాజెక్ట్ డైరెక్టర్ | ప్రోగ్రామ్ మేనేజర్ | స్పోర్ట్స్ |
| దశమంత్రి నరేష్ | 9640567625 | కరెస్పాండంట్ | ఫైనాన్స్ డైరెక్టర్ | టీమ్ కో-ఆర్డినేటర్ | స్పోర్ట్స్, వివాహ వేదిక |
| నరసింహారావు మంత్రి | 8712715448 | ఉప సంపాదకులు | వెన్యూ డైరెక్టర్ | | |
| రవి కరకవలస | 9652233372 | ఉప సంపాదకులు | నామినేషన్స్ డైరెక్టర్ | సాంకేతిక సలహాదారు | |
| సురేష్ డబ్బీరు | 9674974097 | | ప్రెజెంటేషన్ డైరెక్టర్ | ఆడియో విజువల్ సపోర్ట్ | |
| జేవీ చంద్రబాబు | 8074800939 | ముఖ్య సంపాదకులు | పీఆర్ డైరెక్టర్ | | |
| వందన ఆదివిష్ణు | 8056018566 | ముఖ్య ప్రచురణకర్త | అజెండా; యాంకరింగ్ | కంటెంట్ విజువలైజర్ | |
| దశమంతరావు శిల్ప | 9933398792 | ఉప ప్రచురణ కర్త | బ్రాండింగ్; యాంకరింగ్ | కంటెంట్ విజువలైజర్ | |
| ఆర్తి పట్నాయక్ | 8319111213 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | | |
| ఎంపీ అనురాధ | 8639212927 | సహ సంపాదకులు | కంటెంట్ క్రియేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
| మంత్రి బాల గంగాధర్ | 9046786101 | కరెస్పాండంట్ | జర్నీ డైరెక్టర్ | | |
| శ్రీనివాస లుంబూరు | 7869479400 | కరెస్పాండంట్ | | | |
| అవిలాల శ్రీధర్ | 7075735811 | కరెస్పాండంట్ | | | |
| సదాశివుని లక్ష్మణ రావు | 9247783307 | గౌరవ సంపాదకులు | ప్రధాన జ్యూరీ | | |
| చౌదరి ప్రసాద్ | 9482549472 | ముఖ్య సలహాదారు | ప్రధాన జ్యూరీ | | |
| రాజేష్ అంపాలం | 9476482182 | | కంటెంట్ క్రియేటర్ | సోషియల్ మీడియా అడ్మిన్. | |
| భరత్ వికాస్ నౌపాడ | 8297671717 | | జర్నీ కో-ఆర్డినేటర్ | కంటెంట్ క్రియేటర్ | |
| దశమంత్రి హేమంత్ | 7075564676 | | ఈవెంట్ అకౌంటెంట్ | | స్పోర్ట్స్, ట్రస్ట్ అకౌంటెంట్ |
| చంద్రమౌళి డబ్బీరు | 7013942649 | | హాస్పిటాలిటీ డైరెక్టర్ | కంటెంట్ క్రియేటర్ | |
| హర్షవర్ధన్ ఉరిటి | 9704284864 | | ఎగ్జిక్యూటివ్ - లాజిస్టిక్స్ | | స్పోర్ట్స్ రికార్డుల నిర్వహణ |
| ఆశిష్ బెహరా | | | ఎగ్జిక్యూటివ్ - బ్రాండింగ్ | | స్పోర్ట్స్ బ్రాండింగ్ |
| కిరణ్ శ్రీనివాస్ కె | | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
| చక్రపాణి డి | | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
| విజయ్ శేఖర్ కె | | | ప్రధాన ప్యాట్రన్ | సాంకేతిక సలహాదారు | ప్రధాన సలహాదారు |
| అరుణ్ కుమార్ పై | | | ప్రధాన ప్యాట్రన్ | | ప్రధాన సలహాదారు |
| మురళి బి | | | | | కెరీర్ హెల్ప్ |
| బీవీ రమణ ప్రసాద్ | | | | | ప్రధాన ప్యాట్రన్ |
| ప్రతాప్ రాజ్ టి | | | కంటెంట్ క్రియేటర్ | | |
| సత్యానంద్ డి | 7029010508 | | | | క్రికెటర్ |
| వంశీ ఆర్ | 90321 59461 | | | | క్రికెట్ నిర్వాహకులు |
| బెనర్జీ ఎం | | | | | క్రికెటర్ |
| కాళీ ప్రసాద్ కె | | | | | క్రికెటర్ |
| ఎంపీ గౌరీ ప్రసాద్ | | | | | క్రికెటర్ కెరీర్ హెల్ప్ |
| గౌరంగ్ బెహరా | | | | | క్రికెట్ నిర్వాహకులు |
| అనిల్ వాండ్రంగి | | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | క్రికెటర్ |
| అరుణ్ బలివాడ | | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | క్రికెటర్ |
| సుమన్ పట్నాయక్ | | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |
| వెంకట్ వత్సల్ | | | | ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ | |

# కులం యొక్క చరిత్ర మరియు AISKA గురించి తెలుసుకోండి

(భాగం - 22)

డాక్టర్ చౌదరి ప్రసాద్, బెంగళూరు

(మొబైల్: 9482549472, 9242124642 ఇమెయిల్: chowdarip@gmail.com)

## శిష్టకరణాలు : BC / OBC – పట్టుదల మరియు సహనం-3

23.1 భాగం 22లో, భారతదేశంలో ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs) యొక్క దీర్ఘ ప్రయాణాన్ని మేము ప్రస్తావించాము. ఇందులో 1. నాలుగు వర్ణాలు మరియు వివిధ రాష్ట్రాల్లో అనేక సాంప్రదాయ కులాలు, 2. బ్రిటిష్ పాలనలో మరియు మైసూర్ మహారాజుల రాజ్యాలు అలాగే కొల్హాపూర్‌కు చెందిన ఛత్రపతి షాహు (రాజర్షి షాహు మహారాజ్ - 1891) వంటి మహారాష్ట్ర రాజుల పాలనలో రిజర్వేషన్ వ్యవస్థ, 3. స్వాతంత్ర్యానంతర కాలంలో ఎస్సీ (SC) మరియు ఎస్టీ (ST) వర్గాలకు రిజర్వేషన్, 4. 1931 జనగణన మరియు తరువాత జరిగిన పరిణామాలు, 5. వెనుకబడిన వర్గాల కమిషన్-1 (శ్రీ కాకా కాళేల్కర్ ఆధ్వర్యంలో, 1953-1955), 6. వెనుకబడిన వర్గాల కమిషన్-2 (శ్రీ బీపీ మండల్ ఆధ్వర్యంలో, 1978-1980), 7. రాష్ట్ర BC కమిషన్లు (ఉదా: ఆంధ్రప్రదేశ్‌లో 1970ల నుండి), 8. 1990లో అప్పటి ప్రధానమంత్రి శ్రీ వీపీ సింగ్ ఆధ్వర్యంలో మండల్ కమిషన్ సిఫార్సులను అమలు చేసే నిర్ణయం, 9. 1992లో ఇంద్ర సాహ్నీ కేసు (క్రీమీ లేయర్ పై తీర్పు), 10. సామాజిక న్యాయం మరియు సాధికారత వంటి కేంద్ర మంత్రిత్వ ఏర్పాటు, 11. నేషనల్ కమిషన్ ఫర్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ (NCBC, 1993), 12. నేషనల్ కమిషన్ ఫర్ మైనారిటీస్, 13. 2006లో కేంద్ర విద్యాసంస్థల (ప్రవేశాల్లో రిజర్వేషన్లు) చట్టం, 14. జస్టిస్ రోహిణి కమిషన్ (2017-23), 15. కాలానుగుణంగా జరిగిన రాజ్యాంగ సవరణలు, 16. BCలపై నిర్ణయాలు తీసుకునే అధికారాన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వడం, 17. 2026 మార్చిలో గౌరవనీయ న్యాయమూర్తి నాగరత్న గారి సుప్రీంకోర్టు తీర్పు, 18. రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలో కుల సర్వేలు మొదలైన అంశాలు ఉన్నాయి. ఈ విధంగా, భారతదేశంలో OBCల భావన ఒక దీర్ఘమైన కథగా అభివృద్ధి చెందింది. ఈ అంశాలలో మరింత స్పష్టత కోసం, మీరు గూగుల్‌లో శోధన చేయవచ్చు లేదా ప్రతి అంశంపై వికీపీడియా మరియు యూట్యూబ్ వీడియోలను పరిశీలించవచ్చు.

23.2 భారతదేశంలోని రిజర్వేషన్ వ్యవస్థ సందర్భంలో, “మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ (MBC)” అనేది విస్తృతమైన ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs) లో ఒక ఉపవర్గం. ఇది సామాజికంగా మరియు విద్యాపరంగా మరింత వెనుకబడిన, ప్రత్యేక శ్రద్ధ అవసరమైన కులాలను సూచిస్తుంది. ఇతర వెనుకబడిన వర్గాలతో పోలిస్తే, వీరికి మరింత లక్ష్యిత సహాయం మరియు అభివృద్ధి చర్యలు అవసరం అవుతాయి. వెనుకబడిన వర్గాల వర్గీకరణ కేంద్ర మరియు రాష్ట్ర స్థాయిలలో నిర్వహించబడటం వలన, ఈ పదం యొక్క అర్థం మరియు ఇందులో చేరిన కులాలు ప్రాంతానుసారం, సామాజిక-ఆర్థిక చరిత్రలను బట్టి గణనీయంగా మారుతూ ఉంటాయి. బీహార్ వంటి రాష్ట్రాల్లో “ఆర్థికంగా వెనుకబడిన వర్గం (EBC)” అనే మరో ప్రత్యయం కూడా ఉంది. MBC వర్గం కింద ఉన్న కులాల యొక్క సమగ్ర రాష్ట్ర-నిర్దిష్ట జాబితాల కోసం, మీరు అధికారిక తమిళనాడు వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ లేదా జాతీయ వెనుకబడిన తరగతుల కమిషన్ (NCBC) పోర్టల్‌లను చూడవచ్చు.

23.3 మెరుగైన అవగాహన కోసం భారతదేశంలోని కులాల విభాగాలను విస్తరించి చూద్దాం. అవి: 1. ఇతర వెనుకబడిన వర్గాలు (OBCs), 2. ఆర్థికంగా వెనుకబడిన వర్గం (EBC), 3. అత్యంత వెనుకబడిన వర్గం (MBC), 4. షెడ్యూల్డ్ కాస్ట్స్ (SC), 5. షెడ్యూల్డ్ ట్రైబ్స్ (ST), 6. జనరల్ కేటగిరీ (GEN), 7. ఆర్థికంగా బలహీన వర్గాలు (EWS), 8. అనరిజర్వ్డ్ కేటగిరీ (UR), 9. ఓపెన్ కేటగిరీ (OC), 10. వినికిడి లోపం ఉన్న వారు (HH), 11. దివ్యాంగులు / వికలాంగులు (PWD), 12. ప్రత్యేక నేపథ్య వర్గాలు (SBC), 13. సంచారి గిరిజనులు (NT), 14. విముక్త జాతులు (VJ) “వికలాంగులు” అనే పదాన్ని ప్రత్యామ్నాయంగా “చాలెంజ్డ్” అని కూడా పిలుస్తారు.

23.4 మనకు తెలిసిందే, AISKA 1925లో స్థాపించబడింది. మా శిష్టకరణం సమాజంలోని పేద మరియు అవసరమైన వారికి అభివృద్ధి కల్పించడం ప్రధాన లక్ష్యంగా ఉంది. మొదటగా పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులు, ఉపాధ్యాయులకు విద్యా సదుపాయాలు అందించడం ప్రారంభించారు. స్వాతంత్ర్యం తర్వాత కూడా, ముఖ్యంగా పూర్వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1968 వరకు ఈ కుటుంబాలకు రిజర్వేషన్ సదుపాయం అందుబాటులో ఉండేది. అనంతరమాన్ కమిషన్ నివేదిక కారణంగా, 23-09-1970 తేదీ గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ జి.ఓ. Ms నం. 1793 ద్వారా మా కులాన్ని BCల జాబితా నుండి తొలగించారు. వెంటనే AISKA (బెర్హాంపూర్, ఒడిశా, రిజి. నం. 2/1947) మరియు AP-SKA (హైదరాబాద్, రిజి. నం. 88/1965) సంస్థలు రాష్ట్ర ప్రభుత్వాన్ని సంప్రదించి పునరుద్ధరణ కోసం ప్రయత్నించాయి.

23.5 తదనంతరం సీనియర్ అడ్వకేట్ శ్రీ పి.ఎస్. ప్రకాశరావు (AISKA అధ్యక్షుడు), డాక్టర్ టి. జోగారావు (APSKA అధ్యక్షుడు, రిజి. నం. 63/1979) మరియు అనేక నాయకులు కృషి చేశారు. వారు ఉద్యమాలు నిర్వహించి, ఎమ్మెల్యేలు, ఎంపీలను సంప్రదించి, కేంద్ర ప్రభుత్వానికి అఫిడవిట్లు సమర్పించారు. 1980లో మండల్ కమిషన్ సిఫార్సుల ప్రకారం మా శిష్టకరణం కులాన్ని BCల జాబితాలో సీరియల్ నం. 247గా చేర్చడంలో మొదటి విజయాన్ని సాధించాము. అయితే 1982లో మురళీధరరావు కమిషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మా కులాన్ని BCల జాబితాలో చేర్చేందుకు సిఫార్సు చేయలేదు. అనంతరం రాష్ట్ర మరియు కేంద్ర స్థాయిలలో చేర్పు కోసం మా నాయకత్వం నిరంతరంగా కృషి చేసింది. దీర్ఘకాల పోరాటం ఫలితంగా 2009 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్‌లో BC-D హోదా లభించింది. ఇది ప్రస్తుతం తెలంగాణ (2014లో ఏర్పడినది) మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో కొనసాగుతోంది.

23.6 అయినప్పటికీ, కేంద్ర స్థాయిలో OBC హోదా కోసం మా డిమాండ్ ఇంకా నెరవేరలేదు. ఇందుకు అంతర్గత మరియు బాహ్య కారణాలు, అలాగే పరిపాలనా, రాజకీయ మరియు చట్టపరమైన పరిణామాలు కారణమయ్యాయి (23.1లో పేర్కొన్నట్లుగా). ఎన్నో అవరోధాలు ఉన్నప్పటికీ, AISKA మరియు APSKA నాయకులు వివిధ వేదికలలో తమ వాదనను కొనసాగించారు. పబ్లిక్ హియరింగ్స్‌లో పాల్గొని, గర్జనలు (2008), మోర్చాలు, ప్రజా సమావేశాలు నిర్వహించి, ఎంపీలు, ఎమ్మెల్యేలు ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తులు చేస్తూ ఇప్పటికీ పోరాటం కొనసాగిస్తున్నారు.

23.7 1990లలో శిష్టకరణం కులం కేంద్ర లేదా రాష్ట్ర BC జాబితాలలో లేకపోవడం తెలిసిందే. APSKA సంస్థ, దివంగత శ్రీ ఏ.వి. జగన్నాధరావు, శ్రీ ఎన్.ఎస్.వి. ప్రసాదరావు మరియు మరో నలుగురు నాయకుల ఆధ్వర్యంలో 5-5-1998న హైదరాబాద్‌లో NCBC ముందు ప్రజా విచారణలో హాజరై, మా అభ్యర్థనకు సంబంధించిన సమగ్ర సమాచారం సమర్పించారు. అన్ని ప్రక్రియలు పూర్తయ్యాక, NCBC తమ సలహా నం. 37/1998 (తేదీ: 16 నవంబర్ 1998) ద్వారా మా అభ్యర్థనను తిరస్కరించింది. అనంతరం మా దృష్టి రాష్ట్ర స్థాయిపై కేంద్రీకృతమై, 2004లో జస్టిస్ పుట్టుస్వామి మరియు 2009లో జస్టిస్ దవళ సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలోని BC కమిషన్ల ముందు హాజరయ్యాము. దీర్ఘకాల పోరాటం


## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

ఫలితంగా 2009 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర BC జాబితాలో మా కులాన్ని చేర్చడంలో విజయం సాధించాము.






దివంగత శ్రీ అగురు వెంకట జగన్నాధరావు పట్నాయక్ గారు, ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA) మాజీ ప్రధాన కార్యదర్శి


S. KRISHNAN
Member - Secretary
National Commission for Backward Classes
Government of India
Trikoot - 1, Bhikaji Cama Place, New Delhi - 110 066

NCBC Advice No. Andhra Pradesh 36, 37/98 16. 11. 1998

Dear Shri Manavalan,

I am sending herewith the Advices of the National Commission for Backward Classes under Section 9(1) of the NCBC Act for the Rejection of the Requests for Inclusion of
(1) Karuneegar
(2) Sistakaranam
castes/communities in the Central List of Backward Classes for Andhra Pradesh, duly authenticated, for necessary action by the Central Government under Section 9(2) of the Act.




హైదరాబాద్‌లో శిష్టకరణం ఓబీసీ సాధన సమావేశం

https://youtu.be/sariw9IGACc?si=IJniFQHvZOjFaAA_

వైజాగ్ శిల్పారామంలో శిష్టకరణం వారికి ఓబీసీలపై AP-



SKA సమావేశం, 15వ సెప్టెంబర్ 2017

https://youtu.be/3_c8tZGfAFg?si=BT462dhEtrUa1Bw2

23.8 శిష్టకరణం సమాజం 1970 నుండి 2009 వరకు నాలుగు దశాబ్దాల పాటు వెనుకబడిన వర్గం (Backward Class) హోదాను కోల్పోయిన అసలు సమస్యను తిరిగి పొందేందుకు తీవ్రంగా పోరాటం చేయాల్సి వచ్చింది.

ప్రభుత్వాల విధానాలలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రుల్లో, ప్రధానమంత్రి మరియు ఇతర కేంద్ర మంత్రుల్లో జరిగిన మార్పులు, అలాగే రాష్ట్ర మరియు ఆల్ ఇండియా స్థాయిలో మా సంఘాల నాయకత్వంలో వచ్చిన మార్పులు, ఇంకా అనేక పరిణామాలు మా సమాజంపై ప్రతికూల ప్రభావం చూపినందుకు ఇది దురదృష్టకరం. మండల్ కమిషన్ సిఫార్సులకు అనుగుణంగా BC / OBC హోదా కోసం చేసిన మా విజ్ఞప్తిని 1998లో NCBC / భారత ప్రభుత్వం మొదట తిరస్కరించింది. అనంతరం, 2009 ఫిబ్రవరిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మాకు BC-D హోదాను ఇచ్చినప్పటికీ, మళ్లీ 2018 మార్చిలో కేంద్ర ప్రభుత్వం (NDA / BJP ఆధ్వర్యంలో) గత సమాచారం ఆధారంగా మా విజ్ఞప్తిని తిరస్కరించింది. అయితే, 2015లో ప్రధానమంత్రికి చేసిన మా వినతిని అప్పటి కేంద్ర మంత్రి శ్రీ వెంకయ్య నాయుడు గారు మరియు శ్రీకాకుళం ఎంపీ (TDP) శ్రీ కె. రామ్మోహన్ నాయుడు గారు సిఫార్సు చేశారు. శ్రీ జి.వి.ఎల్. నరసింహ రావు గారు (ఎంపీ, BJP), డాక్టర్ కె. లక్ష్మణ్ గారు (ఎంపీ, BJP మరియు OBC మోర్చా చైర్మన్), శ్రీ బెల్లాన చంద్రశేఖర్ గారు మరియు శ్రీ పిల్లి సుభాష్ చంద్ర బోస్ గారు (ఎంపీలు, YSRCP) తదితర నాయకులు కూడా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనను బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు. వైఎస్సార్సీపీకి చెందిన ఎంపీలు మరియు ఇతర నాయకులు కూడా పెండింగ్‌లో ఉన్న ఈ ప్రతిపాదనను బలంగా ముందుకు తీసుకెళ్తున్నారు।


GOVERNMENT OF INDIA
MINISTRY OF SOCIAL JUSTICE AND EMPOWERMENT
LOK SABHA

INCLUSION IN THE LIST OF OBC

SHRI RAM MOHAN NAIDU KINJARAPU:

Will the Minister of SOCIAL JUSTICE AND EMPOWERMENT be pleased to state:

ANSWER

MINISTER OF STATE FOR SOCIAL JUSTICE AND EMPOWERMENT
(SHRI KRISHAN PAL GURJAR)




కలింగ వైశ్య, శిష్టకరణం మరియు సోంది కులాలను OBCలో చేర్చాలని ఎంపీ రామ్మోహన్ నాయుడు డిమాండ్ చేశారు।

తేదీ: 26 జూలై 2018, యూట్యూబ్

https://youtu.be/csNQ9uo1L9M?si=CIoZS5lmxw5aLsyQ


శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలి

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనారాయణకు వినతి

మధురవాడ, సెప్టెంబర్ 19: శిష్టకరణాలను ఓబీసీ జాబితాలో చేర్చాలని మధురవాడ జోన్ శిష్టకరణాల సంఘం అధ్యక్షుడు బీవీఎస్ పాత్రో రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను కోరినట్లు పాత్రో తెలిపారు. బుధవారం నగరానికి వచ్చిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణను పార్టీ కార్యాలయంలో కలసిన సంఘ అధ్యక్షుడు బీవీఎస్ పాత్రో, కోశాధికారి, బీజేపీ 5వ వార్డు అధ్యక్షుడు యూ.వి.కొండలరావు కలిసి సుమారు 10ఏళ్ల క్రితం బీసీ జాబితాలో చేరిన శిష్టకరణాలను ఇంతవరకు ఓబీసీ జాబితాలో చేర్చలేదని,రాష్ట్రం నుండి కేంద్ర ప్రభుత్వానికి తమ కమ్యూనిటీని ఓబీసీ జాబితలో చేర్చేవిధంగా సిఫార్స్ చేయాలని వారు కన్నాను కోరినట్లు పాత్రో తెలిపారు.

శిష్టకరణాలను ఓబీసీలో చేర్చాలని కోరుతున్న బీవీఎస్ పాత్రో

20 సెప్టెంబర్ 2019 విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్




శిష్టకరణం OBC సాధన సమితి జాతీయ కన్వీనర్ శ్రీ DV కృష్ణారావు 4 మార్చి 2021న న్యూఢిల్లీలో NCBC అధికారులను కలిశారు

ఆల్ ఇండియా శిష్టకరణం అసోసియేషన్ (AISKA),




సీతమ్మధార, విశాఖపట్నం, పిన్ కోడ్ 530013

24 ఆగస్టు 2022 https://youtu.be/BionL9S4-Ac?si=jqLteThsbIyWPm92

## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*




28 డిసెంబర్ 2022
AP రాష్ట్ర ఒరిజినల్ శిష్టకరణం అసోసియేషన్




ఆల్ ఇండియా శిష్టకరణం సమావేశం
15 ఫిబ్రవరి 2023
https://youtu.be/y4EkzqeOLOk?si=7DGXimNdJkSL0HTx



న్యూఢిల్లీలో OBCల కోసం NCBC ప్రజా విచారణ (Public Hearing), 2023




3 జూలై 2023,
గౌరవనీయులైన ఎంపీ మరియు పార్లమెంట్ OBC సభ్యులకు OBC తరపున వినతిపత్రం సమర్పణ చైర్‌పర్సన్ అనుష పట్నాయక్ గారితో బెల్లాన గారు







బిజెపి (BJP)తో శిష్టకరణం OBC సమావేశం
https://youtu.be/dKjPnlKwYjQ?si=2m7QWqHWDxECXrIS 12 జూలై 2023







APSKA ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో శిష్టకరణాల సమావేశం
12 జూలై 2023 https://youtu.be/zwUmviyNtHA?si=YpLsa7QoVZF4e3Y-



AP రాష్ట్ర ఒరిజినల్ శిష్టకరణం అసోసియేషన్
23 జూలై 2023 https://youtu.be/6StVJvgDlkc?si=5BNneymVuy8UNlzG









న్యూఢిల్లీలోని NCBC కార్యాలయంలో AP శిష్టకరణాలకు OBC హోదాపై బహిరంగ విచారణ
20 సెప్టెంబర్ 2023 https://youtu.be/TG6jIuJG55Y?si=K0VPIU5iZ4jPlwev






జి.వి.ఎల్. నరసింహారావు గారితో శిష్టకరణం OBC సమావేశం
2 అక్టోబర్ 2023 https://youtu.be/kdrGo_dTdo8?si=gVzHEuBHHryGoi4P

## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

Page 2 | Sistakaranam Lekha | April, 2025

**Community News**

### Sri Krishna Rao on the OBC process



The Telangana state government has taken a commendable step by conducting a comprehensive caste census for Backward Classes (BCs) and granting them 42% reservations in local bodies through legislative action. Regardless of political affiliations, we extend our sincere gratitude to the Chief Minister and the state cabinet for this progressive initiative.

Similarly, we urge the Andhra Pradesh government to follow suit by conducting a BC caste census and ensuring 42% reservations for BCs. This would ensure justice for Telugu-speaking communities. Additionally, it is well known that several caste groups across both Telugu states have been awaiting inclusion in the central OBC list for a long time.

Since 2012, the All India Sistakaranam Association (AISKA) has consistently submitted petitions to the OBC Commission and the central government, advocating for the inclusion of our caste in the OBC list. Many political leaders have also worked tirelessly toward this cause, and we extend our gratitude to them for their efforts.

This is not just a regional issue; many other states across India also have communities awaiting OBC inclusion. The delay in this process is due to internal policy matters, not any intentional disregard. The central government considers this a policy matter, and despite delays, the process is actively being monitored. AISKA remains vigilant in overseeing the government's steps regarding OBC inclusion. As part of this ongoing effort, just 15 days ago, key discussions were held with ministers, Members of Parliament (MPs), and senior officials regarding OBC categorization. According to official sources, our caste has now been successfully included in the OBC list, with only the final parliamentary approval pending. We extend our heartfelt gratitude to all those who played a role in this achievement.

Furthermore, we urge the central government to conduct a nationwide caste census, ensuring that BCs receive proportional representation in Parliament. Only then can justice be served to the Sistakaranam community and other BCs. Increased BC representation in legislative bodies would also open doors to greater participation in politics and government jobs, enhancing social and economic opportunities.

To achieve this, we request the central government to introduce a bill in Parliament for the official inclusion of the Sistakaranam caste in the OBC list. On March 21, 2025, AISKA formally submitted a special request to the Honorable Prime Minister, the Minister of Social Justice, and the NCBC Chairman regarding this matter.

We call upon all community leaders and members to prioritize unity over personal or political gains. Divisions within our community must not hinder our collective progress toward OBC recognition. Until Parliament grants final approval, we urge everyone to maintain patience and solidarity, ensuring a stable and peaceful path forward for our community.

With Gratitude,
Krishna Rao Sistakaranam
All India Sistakaranam Association (AISKA)

### Concerted efforts in Delhi for OBC







The unwavering encouragement from our respected elders in the meeting the other day has provided immense strength and confidence in our efforts to include the Sistakaranam community in the OBC list.

Honorable Union Minister Shri Ram Mohan Naidu, though young in age, has shown great compassion and dedication. His humility, respect, and strong sense of Andhra pride were evident as he facilitated our access to Parliament and translated our concerns from Telugu to Hindi for Union Minister of Social Justice & Empowerment, Sri Virendra Kumar, and National OBC Commission Chairman, Sri Hansraj Gangaram. The Minister reviewed our file and assured us that while the issue is understood, it requires some time under the Prime Minister's leadership for resolution.

The Chairman explained that their role in filing the report was complete, and the final decision now rests with the government. AP Minister Shri Kondapalli Srinivas elaborated on various issues needing resolution, while Shri GVL Narasimha Rao acknowledged that the Sistakaranam community's inclusion in the OBC list is progressing and that a positive update is expected soon.

Sri K. Laxman cited recent political developments in Telangana, urging our representatives to advocate for Telangana communities as well. He reassured that our caste will be included in the OBC list.

A special mention goes to Shri Naupada Satyanarayana, whose guidance and department-level approvals made this event a grand success. The event saw the participation of senior leaders and community members, including SarvaSri Polumahanti Uma Maheshwar Rao, Belgaum Jayavabu, Dabbiru Srinivasa Rao (Vasu), Simhagiri Patnaik, SVN Sharma, Murali, Gauri Shankar, Kurada Pavani, Pvt Ramana Rao, Uriti Kiran, Balivada Satyarao, Srinivas Veena, BSK Patnaik, S. Hema Sundar, Sun Murthy, and Bala. Their presence ensured the success of this important gathering.

With gratitude,
Akkumahanti Raja
President, Andhra Pradesh Sistakaranam Welfare Association 63/79

## Face-to-face with PM Narendra Modi at BC self-respect meeting





Prime Minister Narendra Modi attended as the chief guest at the BJP-organized BC self-respect meeting at LB Stadium in Hyderabad. As a part of this program, after the Hon. Prime Minister Narendra Modi's long speech on the self-respect of the BC castes, in a special lounge set up for 21 prominent BC caste leaders as special invitees, during his face-to-face interaction in the short time allotted with Hon. Prime Minister, AISKA President Sri Krishna Rao Sistakaranam handed over a memorandum for inclusion of Sistakaranam community in the OBC and explained the necessity, responding to which the Hon. Prime Minister, in the presence of Union Ministers Sri Kishan Reddy and Jana Sena Chief Sri Pawan Kalyan, assured in his own words that with the initiative of Dr. Lakshman to include our Sistakarnam caste in the OBC list, the stage is set for inclusion of few castes in the OBC list, especially the "Sistakaranam, Sandi and AriMarathi" castes.





The entire Sistakaranam society, which has been waiting for a long time for our community to be included in the OBC list, firmly believing that the "dream" of our Sri Krishna Rao Sistakaranam and other community leaders, who have been fighting relentlessly for the last 14 years, has come true in this meeting and that their ambition has reached its zenith, 'Lekha' conveys its congratulations to everyone.

Notable members present at the BC meeting included Sarva Sri Chowdari Prasad Bangalore, D.V. Ramanamurthy, Nandigam Srinivasa Rao, Shankar Patnaik, Kottakki Venkateswara Rao, Dasimantri Naresh Patnaik, Mantri Narasimha Rao, Prabhakar Rao, Arun Kumar, and Harish Patnaik from the Sistakarana community.

**ఈనాడు**
epaper.eenadu.net

### ఐదు కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చండి

**కేంద్ర మంత్రికి వినతి**

ఈనాడు, దిల్లీ: ఆంధ్రప్రదేశ్‌లో బీసీలుగా గుర్తింపు పొందిన శిష్టకరణం, కళింగవైశ్య, సొండి, తూర్పుకాపు, అర్వల కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర పౌర విమానయానశాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు, ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మంగళవారం కేంద్ర సామాజిక న్యాయం, సాధికార శాఖల మంత్రి వీరేంద్రకుమార్‌కు విజ్ఞప్తిచేశారు. వీరు పార్లమెంటులో వీరేంద్రకుమార్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ ఐదు కులాల జనాభా దాదాపు 12 లక్షలకుపైగా ఉంటుందని, ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా పూర్తి వెనుకబడిన కులాలుగా రాష్ట్రంలో గుర్తింపు పొందాయని వివరించారు. 'ఈ ఐదు కులాల జనాభాలో 90 శాతానికి పైగా దారిద్ర్యరేఖకు దిగువన జీవిస్తున్నారు. తమను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కోరుతూ వీరు 1979లో మండల్ కమిషన్ ఏర్పడినప్పటి నుంచీ ఆందోళనలు చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ బీసీ కమిషన్ చేసిన సిఫార్సు మేరకు వీరిని ఓబీసీ జాబితాలో చేర్చడానికి ఏపీ ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కేంద్ర ఓబీసీ జాబితాలోనూ చేర్చండ'ని కోరారు. వీరి డిమాండ్‌కు బలం చేకూర్చే డేటాను అందించారు

Date : 11/12/2024 EditionName : ANDHRA PRADESH PageNo :

**ఆంధ్రప్రభ**

### శిష్టకరణం, కళింగ తదితురలను ఓబీసీలో చేర్చాలి

విశాఖఎడ్యుకేషన్, ఆగస్టు12(ప్రభన్యూస్): ఉత్తరాంధ్రాలో వెనుకబడిన ఉన్న కులాలు అయిన శిష్టకరణం, కళింగ వైశ్యులు, సొండీలు, అరవ కులాలకు ఒబిసి జాబితాలో చేర్చే విదంగా కేంద్రానికి సిఫారసు చేయాలని బీసీ నేతలు పాలువమహంతి ఉమామహేశ్వరరావు, కేపావని, సన్‌మూర్తి తదితరలు కేంద్ర మంత్రులు కింజరావపు రామ్మోహనరావు, కిషన్‌రెడ్డిలకు వినతి పత్రం ఇచ్చారు. ఉత్తరాంధ్ర సమస్యలపై మంత్రులను కలిసిన వెనుకబాటు తనంతో ఉన్న ఉత్తరాంధ్ర ప్రాంత వాసులకు కేంద్రప్రభుత్వంలో వివిధ శాఖలలో తగిన ప్రాతినిధ్యం కల్పించి గుర్తింపుని ఇవ్వాలని కోరారు. పెండింగ్ లో ఉన్న ఐదు కులాలును సంబంధించిన ఓబీసీ స్టేటస్ జాబితాలో చేర్చే అంశంపై వచ్చే సమావేశాల్లో నైనా తగు నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈసందర్భంగా సామాజిక విశ్లేషకులు సన్‌మూర్తి,చౌదరి లాడే కిషోర్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

13/08/2024 | Visakhapatnam | Page : 7
Source : https://epaper.prabhanews.com



ANYNEWS anws.in/1357694 **ప్రతీ క్షణం.. మీ కోసం**

**ఓబీసీ జాబితాలో చేర్చాలని వినతి**

AP: ఉత్తరాంధ్ర జిల్లాల్లోని తూర్పు కాపు, కళింగ వైశ్య, శిష్టకరణ, సొండి, అరవ కులాలను కేంద్ర ఓబీసీ జాబితాలో చేర్చాలని కేంద్ర న్యాయశాఖ మంత్రి డాక్టర్ వీరేంద్రకుమార్‌ని కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కలిసి విన్నవించారు. పలాస ఎమ్మెల్యే గౌతు శిరీషతో కలిసి కేంద్ర మంత్రిని కలిసి వివరాలు అందించారు. తాను ఎంపీగా ఎన్నికైనప్పటి నుంచి ఈ అంశం కోసం పోరాడుతున్నట్లు వివరించారు.

**విశ్వచిత్రకళ**

### ఓబీసీ బిల్లుపై పార్లమెంటు సమావేశాల్లో చర్చించాలి

**కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కు వినతి పత్రం**





Ministry of Social Justice & Empowerment

Azadi Ka Amrit Mahotsav

### INCLUSION OF BACKWARD CASTES IN CENTRAL OBC LIST IN ANDHRA PRADESH

प्रविष्टि तिथि: 06 DEC 2023 5:45PM by PIB Delhi

The State Government of Andhra Pradesh has forwarded their recommendations for inclusion of Sistakaranam, Kalinga Vysya, Sondi and Arava castes in the Central OBC List. Inclusion of new castes in the Central List of OBCs is done as per provisions of Article 342A of the Constitution.

This information was given by the Minister of State for Social Justice and Empowerment Sushri Pratima Bhoumik in a written reply to a question in Rajya Sabha today.

*****


MG/MS/VL

(रिलीज़ आईडी: 1983215) आगंतुक पटल : 2976
इस विज्ञप्ति को इन भाषाओं में पढ़ें: Urdu , हिन्दी

## కె.వై.సి & ఎ.ఐ.ఎస్.కె.ఎ. *(మునుపటి పేజీ నుండి కొనసాగింపు)*

23.9 మార్చి 2018లో వచ్చిన ప్రతికూల నిర్ణయం ఉన్నప్పటికీ, APSKA / TSSKA / SWA మరియు AISKA నాయకత్వం వెనక్కి తగ్గలేదు. 2018 నుండి 2023 వరకు నిరంతరం సమావేశాలు నిర్వహించబడ్డాయి, అవసరమైన డేటా సేకరించబడింది, ప్రజాప్రతినిధులు, రాష్ట్ర మరియు కేంద్ర మంత్రులు / ముఖ్యమంత్రులు, ప్రధాన మంత్రి, సామాజిక న్యాయం & సంక్షేమ శాఖ మంత్రి, NCBC ఛైర్మన్ మరియు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర BC కమిషన్ల ఛైర్మన్‌లకు పిర్యాదులు సమర్పించబడ్డాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన BJP, TDP మరియు YSRCP పార్టీల లోక్‌సభ మరియు రాజ్యసభ సభ్యులను పార్లమెంట్‌లో ప్రశ్నలు లేవనెత్తాలని అభ్యర్థించగా, వారు అలాగే చేశారు. 2023లో, రెండు తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన అధికారిక సిఫార్సు లేఖలను NCBC / GOI స్వీకరించింది, అందులో శిష్టకరణం మరియు ఇతర అర్హత కలిగిన సమాజాలను OBC జాబితాలో చేర్చాలని కోరారు.


23.10 భారత ప్రభుత్వం సామాజిక న్యాయం & సాధికారత మంత్రిత్వ శాఖ రాజ్యసభలో ఇచ్చిన సమాధానంలో భాగంగా, 2023 డిసెంబర్ 6న న్యూఢిల్లీ PIB ద్వారా ఒక ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటన ప్రకారం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాజ్యాంగ నిబంధనల ప్రకారం శిష్టకరణం, సొండి, కళింగ వైశ్య మరియు అరవ సమాజాలను OBC జాబితాలో చేర్చాలని సిఫార్సు పంపింది. దేశవ్యాప్తంగా సుమారు 80 కులాలు ఈ సదుపాయం కోసం విజ్ఞప్తి చేసినట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వం దీనిపై చురుకుగా పరిశీలిస్తోంది. ఇదే సమయంలో పరిపాలన, రాజకీయ రంగాల్లో, వివిధ స్థాయిల ఎన్నికల్లో అనేక పరిణామాలు జరుగుతున్నాయి. పై కులాలకు చెందిన సమాజ సభ్యులు అనుకూల నిర్ణయం కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, దురదృష్టవశాత్తూ, శిష్టకరణం సంఘాల నాయకత్వ స్థాయిలో కొన్ని అననుకూల పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి, ఇవి మన చర్చా సామర్థ్యాన్ని బలహీనపరుస్తున్నట్లు భావించవచ్చు. చివరికి కాలమే దీనిపై తీర్పు చెబుతుంది. త్వరలోనే అనుకూల నిర్ణయం తీసుకుని, భవిష్యత్ తరాలకు ఉన్నత విద్య, ఉద్యోగాలు మరియు ఇతర అవకాశాలలో ఈ సదుపాయం ఉపయోగపడుతుందని ఆశిద్దాం.




వెనుకబడిన తరగతుల జాతీయ కమిషన్ (NCBC)
29 ఆగస్టు 2017:
https://youtu.be/9pH05uLgFkU?si=H0YyWW32Dx_frOvM




OBC ధృవీకరణ పత్రం దరఖాస్తు ప్రక్రియ | గ్రామ వార్డు సచివాలయం
2 మార్చి 2021 https://youtu.be/F5LgGMQ4FmQ?si=dcAk-NQ3NvBEY5gf




BC (Backward Class) సర్టిఫికేట్ మరియు OBC (Other Backward Class) సర్టిఫికేట్ గురించి మీకు సందేహమా? ఆందోళన పడాల్సిన అవసరం లేదు – ఈ వీడియోలో మేము సులభంగా మరియు స్పష్టంగా వివరిస్తాము:

- ✅ BC సర్టిఫికేట్ అంటే ఏమిటి?
- ✅ OBC సర్టిఫికేట్ అంటే ఏమిటి?
- ✅ BC మరియు OBC వర్గాల మధ్య తేడా
- ✅ ఈ కుల సర్టిఫికేట్లకు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు
- ✅ అర్హతలు, ప్రయోజనాలు మరియు ప్రభుత్వ పథకాలు
- ✅ BC & OBC సర్టిఫికేట్ కోసం ఆన్‌లైన్ మరియు ఆఫ్‌లైన్ దరఖాస్తు విధానం (స్టెప్-బై-స్టెప్ గైడ్)

BC లేదా OBC కుల సర్టిఫికేట్ అనేది ఒక ముఖ్యమైన ప్రభుత్వ పత్రం. ఇది విద్య, ఉద్యోగాలు మరియు ప్రభుత్వ పథకాలలో రిజర్వేషన్ ప్రయోజనాలను అందిస్తుంది. కానీ చాలా మంది BC మరియు OBC వర్గాల మధ్య తేడా గురించి గందరగోళానికి గురవుతుంటారు. ఈ వీడియో మీ అన్ని సందేహాలను సులభమైన ఉదాహరణలతో మరియు పూర్తి వివరాలతో నివృత్తి చేస్తుంది.

ఈ వీడియోను చూసిన తరువాత మీరు తెలుసుకునేది:

- 👉 BC (Backward Class) సర్టిఫికేట్ యొక్క అర్థం
- 👉 OBC (Other Backward Class) సర్టిఫికేట్ యొక్క అర్థం
- 👉 భారతదేశంలో BC మరియు OBC మధ్య ముఖ్యమైన తేడా
- 👉 ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు మరియు స్కాలర్‌షిప్‌ల కోసం ఈ సర్టిఫికేట్లు ఎందుకు ముఖ్యమైనవి
- 👉 మీ కుల వర్గాన్ని ఎలా తెలుసుకోవాలి మరియు సరైన సర్టిఫికేట్ కోసం ఎలా దరఖాస్తు చేయాలి

మీరు ప్రభుత్వ పరీక్షలకు సిద్ధమవుతున్నా, ఉద్యోగాలకు దరఖాస్తు చేస్తున్నా లేదా స్కాలర్‌షిప్‌ల కోసం చూస్తున్నా – ఈ వీడియో తప్పక చూడాలి. గందరగోళం వల్ల మీకు లభించే ప్రయోజనాలను కోల్పోవద్దు!

OBC 'క్రీమీ లేయర్' హోదాపై సుప్రీంకోర్టు కీలక తీర్పు

9 సెప్టెంబర్ 2025 https://youtu.be/luBsR6sPpVQ?si=hJyCO9sa8zBq5fmQ





Ministry of Social Justice & Empowerment

Sadhvi Niranjan Jyoti assumed charge as Chairperson of NCBC

*(కొనసాగుతుంది...)*